31604

Reg. No. 1118. వారపత్రిక లక్షణము.

క్షయరోగ నివారిణి

ఎ. సి. అరుణాచలమొదలియార్, ప్రొప్రయిటరు, శ్రీకృష్ణప్రెస్, వాలాజాపేట, స్పెషల్ మేజస్ట్రేటు, కర్ణ, రాజీపేట, 1941 డిసెంబరు 8 నేటి ప్రాసినది — "నా సోదరి భాగ్యమ్మార్కు క్షయరోగ నివారిణి గాలిందిన దేవీదయంలోగాని అట్టుపంపగలిగి అప్పుడుపాంచుము దానికి నాప్యాదియుపూర్వకమైన కృతజ్ఞతను తెలియపరచుచున్నాను. నమస్కరించు మానవులపాలిటి వరప్రసాదము"

చేవిపండిట్ ఏ.సి. కన్నప్పమొదలియార్ & సన్

డాక్టర్ గురుస్వామి మొదలియార్ రోడ్, నెం 1. ప్లాతన్సు గార్డెన్‌రోడ్, రెట్‌పట్, మద్రాసు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA MADRAS. SATURDAY 22 4 1944 No 19

బాపాలాల్ అండ్ కో.,

శ్రేష్ఠమయిన వజ్రములు

చాల తక్కువధరలకు లభించు స్థలము.

రామకోటి బిల్డింగ్సు, రత్తన్‌బజార్, మదరాసు.

కొహిమా క్లిష్టస్థితి మారలేదు

శత్రువు స్థిరంగ స్థావరం ఏర్పరచుకొనేదాక ఆందోళన అనవసరం

బర్మాయుద్ధంపై స్టిమ్సను ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రెలు 20: కొహిమాస్థితి విషమంగానే వుంది. ఇంకా యుద్ధం అటో ఇటో తేలిపోలేదు. పట్టణాన్ని ఎల్లాయినా పట్టుకు తీరాలనిన శత్రువు గట్టిగా తలుచుకున్నాడు.

కొహిమా విషమావస్థ

కొహిమాముట్టడి ప్రారంభమై ఇప్పటికి 15 రోజులైంది తిండికి గాని మందుసుండుకు గాని ఇంతవరకు మనం 'కరువు' అనేది ఎరగనే ఎరగం. అయితే మనం త్రాగే నీటిపై శత్రువు ఎప్పుడైతే కన్ను వేశాడో అప్పటినుంచి ఎందుకైనా మంచిదని తలకొకపైంటు చొప్పున లేపనింగుపెట్టుకుని ఎల్లాగోఅవస్థపడుతున్నాం ఈ స్థితిలో ముట్టడి విడిపించటానికి దిమాపూరునుంచి మనసేనలు వస్తాయని శత్రువు అనుకొనివుండెడు. వచ్చిన మన సేనలు పట్టణంలోని మిత్రసేనలను తప్పించవలెనని విసుగూ విరామం లేకుండా ఎంతో తంటాలు పడుతున్నాయి. శత్రువుపై అనవరతం ఫిరంగిగుండ్లను తెరిపిలేకుండా కురిపిస్తున్నాయి. వాడూ మంచి సాహసంతో ముందుకువచ్చి అంతూ పంతూ లేకుండా గుండ్లవర్షం కురిపిస్తున్నాడు. వాని దెబ్బలు మనం తట్టుకోవటం వలి అల్లాటప్పా వ్యవహారంగాదు. యుద్ధంగాని కెందర్ని బలియిస్తూన్నా వాని బలం ఇంచుకైనా చలించలేదు. వీరావేశంతో దూసుకువస్తూనేవున్నాడు.

కండ్లకు కట్టినట్లు కనిపిస్తోంది

కొహిమాపట్ల వాసులకు కొండపై జరిగేయుద్ధం కండ్లకు కట్టినట్లు కనిపిస్తోంది తూర్పు దిశనుంచి ఇంకా యెత్తుకొండ నెక్కి శత్రువు గుప్పించే ఫిరంగి గుండ్లతో చాలా ఉపద్రవం వచ్చిపడ్డది ఈ రాత్రి ఎల్లాయినా కొహిమా కథ కనుక్కొని తీరాలని 8 వ తేదీ రాత్రి విజృంభించాడు. అగ్నియాస్త్రం ప్రయోగించాడా అనిపించింది. వాడి అస్త్రాన్ని వాడిపైకే మనం త్రిప్పికొట్టేటప్పటికి దక్షిణ దిక్కుగా సేనల సహసంహారించుకున్నాడు. ఇల్లా చాలాసార్లు వచ్చాడు. మొదట 5 వ తేదీన గట్టిదెబ్బ తీశాడు. అక్కడ నుంచి పట్టణంలోకి పాకిరావటానికి పన్నాగాలు వేశాడు. రెండవరోజు రాత్రి మన సేనల భగ్నంచేసి లోపలికి వచ్చేశాడు. మన దెబ్బకు తట్టుకోలేక కొండపైంచి గిర గిరతిరిగి పడిపోయాడని మన వార్తాహరకబురు చెప్పాడు. కొహిమాకు వుత్తరాన రెండు మైళ్లల్లో కొండను భారత సేనలు రక్షిస్తున్నయి దాన్ని ఎల్లాయినా పాకివద్దామని శత్రువు మహా ప్రయత్నించాడు. వచ్చినవాణ్ణి వచ్చినట్లు మనం కాచేస్తున్నాం. ఇక్కడికి 12 మైళ్ల వరకు యుద్ధరంగంగా మారిపోయింది. రోడ్డుకు తూర్పు కొండలమధ్యం వాని చేతుల్లో వుంది. కొహిమాకు 15 మైళ్ల దూరంలో రెండుగోజుల క్రితం పదిమంది సైనా మనసైనికులు చంపివుంటారు.

కొహిమా-దిమాపూరు రోడ్డు ఎంతదూరం పోయినా తరచు భీకరమైన యుద్ధాలు మన కండ్లకు కనిపిస్తూనే వున్నయి.

ఇంఫాల్‌రంగ పోరాటం

ఇంఫాల్‌కు ఈశాన్యంగాను, ఉత్తరానవున్న శ్రేణులు చాలా మనవశమైనయి ఉఖ్రుల్‌రోడ్డున నేను 18 మైళ్లు ప్రయాణం చేశాను. 12 వ మైలుదగ్గర ఇక ముందుకుపోకు సూమా అని ఒకరాయి చెప్పింది. రోడ్డుకు తూర్పున ఒకకొండ మీద శత్రువు బాగానే కూర్చున్నాడు. మనసేనలు ఫిరంగులుకాల్చి పోరుకు పిలచినా వాడాట్టేసేపు నిలచి పోరలేదు. ఇంకోచోట మనటాంకు ముందుకెళ్లింది. వెనక గుర్రాసేనలు వెళ్ళేప్పటికి దాన్లో సారంగంలోంచి నల్గురు జపాను సైనికులు ప్రత్యక్షమయ్యారు. ఇంకొక శత్రుటాంకు విధ్వంసక ఫిరంగిని మనం నాశనంచేశాం అని ఒక పరిశీలకుడు వ్రాశాడు.

బిషన్‌పూరు రంగం

ఆగ్నేయ ఆసియా కమాండు ప్రకటన ఇల్లా తెలుపుతోంది:—బిషన్‌పూరు దగ్గర 18 వ తేదీ రాత్రి రెండుసార్లు శత్రువు దండెత్తివచ్చాడు. రెండుమార్లు గూడా బాహాబాహీ, ముష్టాముష్టీ యుద్ధం జరిగాకనే వాడు వెళ్లిపోయాడు.

వర్షాలు వస్తున్నాయి

ఆగ్నేయ ఆసియా కమాండులోని రాయిటర్సు ప్రత్యేక విలేఖరి ఇల్లావ్రాస్తున్నాడు:—ఇంఫాల్, కొహిమా రంగాల్లో కీలకస్థానాలన్నీ మనచేతుల్లోనే వున్నయి ఇక్కడ పోరు ప్రారంభించి నెల్లాళ్లయినా ఎన్నోనష్టాలకు గురిఅయినా శత్రువు సాధించిందేమీ కనిపించదు. కొహిమా దిమాపూరు రోడ్డున శత్రుశేషంలేకుండా చెయ్యటానికే దిమాపూరునుంచి మిత్రసేనలు బయలుదేరినయి. మిట్కినా దారిలో చిండిట్లబాధ నివారించుకోవటానికి శత్రువు తీవ్రంగా విజృంభించాడు గాని వాడే వెనక్కిపోవలసివచ్చింది. అక్కడ నుంచి వచ్చినవాళ్లు శత్రువు దంతా ఆడిన ఆటగానే వుందిగాని క్రొత్త ఆట లేమీ లేవని అంటున్నారు. వర్షాలువస్తున్నయి. ఇక బర్మారంగంలో వాడిపాట్లు కనిపిస్తయి. ఈ మురిపెపు దండయాత్ర ముప్పుకే వచ్చిందని తెలుసుకోవచ్చు.

ఇందులో మర్మం ఏమీ లేదు!

స్టిమ్సన్ హామీ

వాషింగటను, ఏప్రిల్ 20:

అమెరికా యుద్ధ కార్యదర్శి హెన్రీ స్టిమ్సన్ ఇల్లా చెప్పాడు:—ఇండియా బర్మా సరిహద్దున జరిగే యుద్ధంలో మర్మం ఏమీలేదు. ఇంఫాల్ మైదానంలో బ్రిటిషు భారతవీరులదే పైచెయ్యిగావుంది. శత్రులక్ష్యం ఇంఫాల్ కావచ్చు. నాశనం చేసిన చోట తిన్నచెయ్యటానికి శత్రువుకు బలం రానంతవరకూ మనస్థితి విషమం కాదు.

ప్రచురణశాఖాసభ్యుని అభయం

లాహోరు, ఏప్రిలు 20:

భారతప్రభుత్వ ప్రచురణ శాఖాసభ్యుడు సర్. సుల్తాన్ అహమద్ గారు లాహోరులో యుద్ధప్రదర్శనంలో మాట్లాడుతూ ఇండియా-బర్మా సరిహద్దుల సంరక్షణను గురించి భారతీయులు భయపడవలసిందేమీ లేదన్నారు.—

'బర్మా సరిహద్దుల్లో జపాను వ్యూహాన్ని నిరోధించటానికి కావలసిన సాధన సామగ్రి యావత్తూ మనకున్నది. ప్రస్తుతం ఆ రంగంలో జరుగుతున్న సంఘటనల జాబితా ఆందోళన చెందకండి. 'మన సైన్యాలెక్కడున్నవి? ఏమి చేస్తున్నవి? శత్రుసేనలను మన దేశంలో యెందుకు అడుగుపెట్టనిచ్చినవి?' అని అర్థశూన్య మగు ప్రశ్నలు కొంత రడుగుతున్నారు. సరిగా ఇలాటిప్రశ్నలకు సమాధానాలేమన శత్రువు ఎ కోరేది. అలాంటి ప్రశ్నలన్నిటికి తగిన సమాధానాలు లభించటానికి ఎక్కువకాలం పట్టదు అన్నారు

డార్జిలింగు మెయిలు రద్దు

కలకత్తా, ఏప్రిల్ 20:

ప్రధానమైన సరుకుల రవాణాకు తాత్కాలికమైన అపౌకర్యం తొలగించేందుకుగాను బెంగాలు అసాం రైల్వే వారు ప్రస్తుతం మూడురోజులవరకు కొన్ని రైలుబండులను రద్దుచేశారు. డార్జిలింగు మెయిలు అందులో ఒకటి సాధ్యమైనంత త్వరలో వీటిని పునరుద్ధరిస్తారు ప్రయాణికులు సిలిగురి పాసింజరుద్వారా డార్జిలింగుకు రాకపోకలు జరుపవచ్చును.

దిగుమతులపై ప్రభుత్వ కంట్రోలు

ధరలు తగ్గించడానికి ప్రయత్నాలు

(స్వకీయవిలేఖరి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20:

ప్రజోపయోగకరమైన సామగ్రి దిగుమతిని కంట్రోల్ చేయడానికి ఇండియా ప్రభుత్వం ఆలోచిస్తున్నది. దేశంలో వస్తువుల ధరలు తగ్గేటట్లు చేయడమే ఇందులోని ఉద్దేశమనికూడా తెలుస్తున్నది. ధరలను తగ్గిద్దామనే ఉద్దేశంతో ప్రజలకు ఉపయోగపడే సామగ్రిని ప్రభుత్వం విస్తారంగా దిగుమతిచేసింది వచ్చిన సరుకును వచ్చినట్లు వ్యాపారస్థులు రహస్యంగా నిల్వచేయడంవల్ల ఫలితం చేకూరలేదు. రహస్యంగా నిల్వచేయడం ఫలితం చేకూరలేదు. రహస్యంగా నిల్వచేయడంతో దొంగమార్కెట్లలో అమ్మకం ఎక్కువయింది. ఇకమీద ప్రభుత్వమే సామగ్రిని దిగుమతి చేసి, ఆ సరుకు లేవులు చేరగానే ప్రభుత్వమే స్వాధీనపరుచుకుంటుందని తెలుస్తున్నది.

సరోజినీదేవికి కామన్సు సభ్యుల ఆహ్వానం

లండను, ఏప్రిలు 21:

బ్రిటన్‌కు రావలసిందని కామన్సు సభ్యులు శ్రీమతి సరోజినీదేవికి ఆహ్వానం పంపినట్లయితే, ఆహ్వానాన్ని ఆమె అందుకొని బ్రిటనుకు రావడానికి ప్రభుత్వం వారు అనుమతి యిస్తారా అని కామన్సు సభలో కార్మికసభ్యుడు కోవ్ ఇండియా మంత్రి ఎమెరీగారిని ప్రశ్నించాడు. ఈ ఆహ్వానాన్ని గురించి కోవ్‌గారు కొంత సమాచారాన్ని తెలియజేసినట్లయితే, తాను ఇండియా ప్రభుత్వంతో ఆలోచిస్తానని ఎమెరీగారు సమాధానం చెప్పారు.

జోహాన్స్‌బర్గ్‌లో భారతీయులకు ఇండ్లు

జోహాన్స్‌బర్గ్, ఏప్రిల్ 20:

దేశీయమంత్రి క్లార్క్‌సన్ ఈనగర మునిసిపల్ కౌన్సిల్ ప్రతినిధులకో భారతీయుల నివాసస్థలం సందర్భమై నేడు 90 నిమిషములసేపు వచ్చించెను. నగరంలో ఒక పెద్దచేటలో 3000 ఇండ్లను భారతీయులకొసగు ఏర్పాటుచేసే విషయం చర్చకు వచ్చిందనికూడా తెలుస్తున్నది.

కాంగ్రెసు దూషణ ఆగ్రహకారణ మగును

'భారతసమస్య ప్రాధాన్యం అమెరికి బోధపడడం లేదు'

ఇండియామంత్రి ప్రసంగంపై సొరెన్సను, పెథికులారెన్సుగార్ల విమర్శ

లండను, ఏప్రిలు 20:

"భారతదేశంలో చెలరేగిన దుర్భిక్షాచార్యులకు బాధ్యులు కాంగ్రెస్ నాయకులే నని కామన్సు సభలో ఇండియామంత్రి అమెరీగారు చేసిన ప్రకటన మాలో కొందరికి ఆగ్రహ కారణంగానూ, వివాదగ్రస్థంగాను వున్నది" అని కార్మికసభ్యుడు రెగినాల్డ్ సోరెన్సన్ యునైటెడ్ ప్రెస్ విలేఖరికి తెలియజేస్తున్నాడు రెగినాల్డ్ సోరెన్సన్ ఇంకా ఇలాకూడా తెలియజేస్తున్నాడు:

"93-వ సెక్షనుకింద గవర్నర్ల పరిపాలనాధికారాలను మరొక సంవత్సరంపాటు పొడుగిస్తూ ఇల్లాంటి ప్రకటనలను చేయడంవల్లనే భారతసమస్యను పరిష్కరించలేకపోతున్నామని బ్రిటిషు ప్రభుత్వం స్పష్టంగా ఒప్పుకుంటున్న దన్నమాట. ఇలా తమకై తామే ఒప్పుకోవడం విషాదకరమైన విషయం. భారత రాజకీయ ప్రతిష్టంభనను పరిష్కరించకుండా యథాతథంగా వుంచివేయడానికి వీల్లేదు. కారాగార బద్ధులైవున్న కాంగ్రెసు నాయకులను దూషించడమే మనవారు పద్ధతిగా పెట్టుకున్నారు. ఈ పద్ధతిని ఎంత త్వరగా వదిలివేసి, వాస్తవ పరిస్థితిని ఎంత త్వరగా గ్రహిస్తే ఇటు మన భవిష్యత్తుకు, అటు భారత దేశభవిష్యత్తుకు మంచిది. భారత రాజకీయ నాయకులను గురించి మన నిర్ణయాలు మనకు వుండవచ్చు. వారు తెలివైనవారనో, లేదా తెలివితక్కువవారనో మనం అభిప్రాయపడవచ్చు. ఉత్తమ దేశభక్తులుగా ప్రవర్తించడమే భారతదేశనాయకులు చేసిన మహాపచారం. విషమపరిస్థితిని స్వల్పంగానైనా సడలింప చేయడానికి ఏదో ఒక చిన్న చర్య అవసరమని కాంగ్రెసేతర వారందులైతం పదేపదే హెచ్చరికచేశారు. కాంగ్రెసు వారు బదులు చెప్పడానికి ఏవిధమైన అవకాశం ఇవ్వకుండానే అమెరీమంత్రి వారిపై ఇల్లాంటి ఆరోపణలను చేయడం జరుగుచున్నది. ఎట్టి ఆక్షేపణాలేకుండా ఈ ఆరోపణలను ఆమోదించాలని అమెరీ ఉద్దేశం."

"భారతసమస్యకుమామూలుగా ప్రపంచ ప్రాధాన్యం వున్నదనీ, దాని ప్రాధాన్యాన్ని తగ్గించాలని అమెరీ ఉద్దేశమనీ పెథిక్ లారెన్స్ తెలియజేస్తున్నాడు. తన ప్రతిపాదనలను మరొకసమావేశానికి వాయిదా వేయడమే ఉత్తమ పద్ధతనికూడా పెథిక్ లారెన్సుఅన్నాడు. భారత సమస్యను బోలిన ప్రధాన సమస్యను, ప్రమాద భరితమైనసమస్యను అమెరి మస్తిష్కసర్వంగా అర్థంచేసుకోలేకబోతున్నది.,

ఏకధాటిగ 125 గంటలు ఉపన్యసించును

వాషింగటన్, ఏప్రిల్ 21: ఏప్రోలనేషనలు ఓటులు సంప్రాప్తింపచేసే (ఆంటీపోల్‌టాక్సు బిల్లు) చట్టము సెనేటులో చర్చకు వచ్చినపుడు దానిని నిరోధించడానికిగాను, ఆథెన్ ఎర్లెంబరు అనే సెనేటుసభ్యుడు ప్రయత్నపడుతున్నాడు, అయితే ఈయన అవలంబించే పద్ధతి ఆగకుండా విషయానికి సంబంధమున్నా సరే ఏదోఒకటిగా ఉపన్యసించుచుండటమే. తెంపులేకుండా 125 గంటలు ఉపన్యసించడానికి సరిపోయేటట్లుగా గత అరుదూసాలుగా విషయ సేకరణ చేస్తున్నానని ఆయన తెలియజేశాడు. రాయిటర్.

భారతపారిశ్రామికాభివృద్ధి

బొంబాయిప్రణాళికపై కామన్సుసభలో ప్రశ్న

లండను, ఏప్రిలు 20.

భారతదేశ ఆర్థికాభివృద్ధికై తయారైన ప్రణాళికను గురించి ఇండియాప్రభుత్వం ఏదైనా నివేదికనుగాని, సమర్థనుగాని, ప్రకటించబోతున్నదా అనీ, ఈ ప్రణాళికలోని అంశాలను ప్రభుత్వం యుద్ధానంతర పునర్నిర్మాణ కార్యక్రమంలో ఎంతవరకు అమలుచరచ గలదనీ కామన్సు సభలో నేడు అమెరీమంత్రి సొరెన్సన్ ప్రశ్నించాడు.

ఇది ఇండియాప్రభుత్వానికి సంబంధించిన విషయమనీ, ఆర్థికాభివృద్ధి ప్రణాళిక అద్భుతమైనదేనని, పునర్నిర్మాణ కార్యక్రమంలో స్థానం ఎంతవరకు ఇవ్వవచ్చుననే విషయాన్నిగురించి ఇండియా ప్రభుత్వం ఆలోచిస్తుందనీ అమెరీగారు బదులుచెప్పారు.

ప్రభుత్వసభ్యులతో ప్రధాన సమాలోచన

న్యూఢిల్లీ, ఏప్రెలు 20:

భారత పారిశ్రామిక ప్రణాళికకు సంబంధించిన వివిధ అంశాలను గురించి-ముఖ్యంగా ఆర్థిక, నిర్వహణ విధానాలను గురించి-సర్ జే. పి శ్రీవాస్తవగారి ఇంట్లో ప్రణాళిక సృష్టికర్తలు, నిష్ణాయి కార్యవర్గసభ్యులు ప్రభుత్వకార్యదర్శులు చర్చించారు.

సర్ జెమిరెయిజ్మన్, సర్. ఏ. రామస్వామి మొదలియార్‌గారు, సర్. ఎడ్వర్డు బెంథాల్‌గారు, సర్. జె. పి. శ్రీవాస్తవగారు హాజరైనారు. సర్. పురుషోత్తమదాస్ ఠాకూర్దాస్‌గారు సర్. అర్దేశర్ దళాల్, జె. ఆర్. డి. తాతా, సర్. శ్రీరామ్, ఏ. డి. శ్రాఫ్, డాక్టర్ జాన్ మత్తైగారలు చర్చలో పాల్గొన్నారు.

బ్రిటిషు అధినివేశాలు

యుద్ధానంతర సంబంధములు

కామన్సులో చర్చ

లండను, ఏప్రిలు 20:

ముందుముందు అధినివేశములకు బ్రిటనకు వుండబోవు సంబంధములను గూర్చి పార్లమెంటులో నేడు చర్చ ఆరంభమైనది. అనేకులు సభకు హాజరైరి. లేబర్ పార్టీ ప్రతినిధి పిన్వెల్‌గారు, బ్రిటిషు ప్రభుత్వ అధినివేశములతో సంపూర్ణ సహకారమొనర్చవలెననిరి. సామ్రాజ్యంలో రంగునిభేదం లేకుండా ప్రజలందరి అభివృద్ధికి పాటుబడుటయే బ్రిటిషు పరమోద్దేశం. బ్రిటిషు సామ్రాజ్యాన్ని హేళన జేయడం కొందరికి పరిపాటి ఏపోయినది. లోపాలులేవని చెప్పడానికి వీలులేదు. అయితే తమలోపాలను మరచి ఇతరుల లోపములను వేలెత్తిచూపడమే ఆశ్చర్యకరం. అమెరికాలో నీగ్రోసమస్య వున్నది. సోవియట్ రష్యా సంరక్షణ కొరకని ఇతరుల ప్రదేశములను ఆక్రమించుకున్నది యుద్ధసమయంలోవలెనే శాంతి సమయంలోనూ, బ్రిటనకు అధినివేశములకు ఏర్పడిన ఏకీభావము స్థిరముగా నుండవలెననిరి.

భారతదేశమును గూర్చి ముచ్చటించుచూ, భారతసమస్య రాజకీయముకన్నా ఆర్థికమైనది. భారతప్రజలందరి ఆర్థిక జీవనప్రమాణం హెచ్చింపగల్గితే హిందు

2 వ పేజీచూడుడు

ఉ. సుమత్రాదీవిపై మిత్రవిమాన నౌకాదాడి

హిందూమహాసముద్రంలో మిత్రరాజ్యనౌకాబలాధిక్యతకుప్రత్యక్షనిదర్శనం

లండను, ఏప్రెలు 20: సింహళద్వీపానికీ, సింగపూర్‌కూ సరిగా మధ్యవున్న సబాంగ్‌దీవిపై మిత్రవిమాన నౌకాదళాలు దాడిజరిపినవి. హిందూ మహాసముద్రంలో మిత్రనౌకాబలాధిక్యతకు ఇదొక ప్రత్యక్ష నిదర్శనంగా భావించబడుతున్నది.

సబాంగ్‌దీవి సింహళద్వీపానికీ, సింగపూర్‌కూ సరిగా మధ్యలో వున్నది. సబాంగ్‌దీవిలో మంచిరేవు స్థానం వున్నది. హిందూమహాసముద్రంలో పెద్దయెత్తున ఏవైనా యుద్ధచర్యలకు జపాన్ వారు పూనుకోదలచినట్లయితే, వారు సబాంగ్ రేవునే ప్రముఖ ఆశ్రయంగా ఉపయోగించుకోవడం సహజం. జపానువారు 1942 మార్చినెలలో ఈ దీవిని ఆక్రమించుకున్నారు. 1942 డిసెంబరు మిత్రరాజ్య నౌకా, విమానదళాలు సబాంగ్‌పై జయప్రదంగా జరిపినవి.

విమానవాహక నౌకలద్వారా మిత్రరాజ్య బాంబర్ విమానాలు, ఫైటర్ విమానాలు సుమత్రా ఉత్తరాగ్రంలోని హబాంగ్, లాంగా విమానాశ్రయాలపై బుధవారం ఉదయం ఆకస్మిక దాడులు జరిపినవి ఈ విమానాలకు మిత్రరాజ్య యుద్ధనౌకలు, క్రూయిజరు, డిస్ట్రాయర్లు, సబ్మెరైనులు సహాయపడినవని ఆగ్నేయ ఆసియాకు కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది. లాంగా విమానాశ్రయంలో అనేక శత్రువిమానాలు నాశనం చేయబడినవి. శత్రువు ఏమరుపాటుగా వున్నప్పుడు ఈదాడులు జరిగినవి. విమాన విధ్వంసక ఫిరంగులను శత్రువులు తీవ్రంగాకాల్చారు.

ఇది అంతరార్పణే

రాయిటర్ విమానవిలేఖరి ఇలా వ్రాస్తున్నాడు: సబాంగ్‌దీవిపై దాడిని మిత్రరాజ్యనౌకలు విమానాలసహాయంతో ఒహుశ జరిపివుంటవి. ప్రాచ్యదిశన అడ్మిరల్ నిమిట్జ్ జరుపుతున్నట్లుగానే, ఈదిశనుంచి కూడా హిందుమహాసముద్రంలో జపాను ఆశ్రయాలపై దాడులు జరపడానికి సబాంగ్‌పై దాడి అంతరార్పణ కావచ్చు. సుమత్రా ఉత్తరాగ్రంపైజరిగిన మిత్రరాజ్య నౌకాదాడికి అమెరికను సాయంకాలపుపత్రికలు విశేషప్రాధాన్యాన్ని ఇచ్చి ప్రకటించినవి. కొన్నిపత్రికలు అదనపు సంచికలను సైతం వేసినవి.

యునైటెడ్ ప్రెస్ ప్రత్యేకవిలేఖరి ఇలా వ్రాస్తున్నాడు: సుమత్రా ఉత్తరాగ్రం సింహళద్వీపానికి 1,100 మైళ్లకు లోపుగా వున్నది. సింగపూర్‌లో రెండుప్రముఖ నౌకాశ్రయాలు వున్నవి. ఆగ్నేయ ఆసియాసర్వసేనాధిపతి, ప్రాచ్య నౌకాదళాధిపతి వీరుభియులు జరిపిన సన్నిహిత సమాలోచన ఫలితమే సుమత్రాపై దాడి. హిందూ మహాసముద్రంలో మిత్రరాజ్యాలకు 'బలీయమైన నౌకదళం' వున్నట్లు ఈ దాడివల్ల బోధపడుతున్నది.

సుమత్రాపై జరిగిన దాడిలో ఒక మిత్రవిమానం మాత్రం నష్టపడ్డానీ, అందులోని నైమానికుడిని సబ్మెరైన్ విచిత్రంగా రక్షించిందనీ కూడా తెలుస్తున్నది.

తిరుపతి, ఏప్రిలు 20:

రాజప్రతినిధి కార్యవర్గ సభ్యులైన డాక్టర్ ఖరేగారు నేడుదయం తిరుపతి వచ్చి వెంకటేశ్వరస్వామి దర్శనము చేసికొనిరి.

చిన్నమొత్తములను మిగులబెట్టుక్రమపద్ధతి

పోస్టు సేవింగ్సు సర్టిఫికేట్లు:

ఇదొక మొదటి పరిగణించెడిదిడి మార్గము ఈ సర్టిఫికేట్లను ఇండియా దొరతనమువారి ఖాతాకలదు. వీటిమీద ఆకర్షణీయమైన వడ్డీని పొందగలరు. ఇది యుద్ధసంబంధమైనది కాదు. యుద్ధకాలమందును, యుద్ధమతరువాత ఎన్నో ఏండ్లవరకును మన దేశమునంతటిని అభివృద్ధిపరచుటకుగాను ఈపద్ధతి ఏర్పరచబడినది.

సర్టిఫికేట్ల తరగతులు —బహుమాటి రు. 10, రు. 50, రు. 100, రు. 500, రు. 1000.

ఈ సర్టిఫికేట్లకు సంవత్సరమునకు నూటికి వడ్డీరేటు రూ. 4-1/6%.

ఈ సర్టిఫికేట్లకాలము 12 సం॥లకు పూర్తియైంది, సొమ్ము చేతికి వచ్చును.

పై కాలము పూర్తియైనపిమ్మట, మీరిచ్చిన సొమ్ము 10 లకు—రూ. 15 లను పొందగలరు 3 ఏండ్లతరువాత, అగత్యమున్నచో, ఎప్పుడైనను, మీ సొమ్ము యివ్వబడును.

వీటిమీద ఆదాయపుపన్ను మినహాయించబడినది.

ఏ పోస్టాఫీసులు సేవింగ్సు బ్యాంకులనుండిగాని, అధికారము పొందిన ప్రదేశములనుండిగాని ఈ సర్టిఫికేట్లను కొనవచ్చును ఈ అధికారముపొందిన ఏజెంట్లు ఏ ప్రదేశములను అడేశించిన చిరునామా సాయపడగలదు.

ఇదివరకు సొమ్ము మిగులచెట్టలేదు యున్నవారికి ఇది మిక్కిలి ఉపయోగకరము. మీ భవిష్యత్తును ఇప్పుడే భద్రము చేసికొనండి. పోస్టు సేవింగ్సు సర్టిఫికేట్లు నెన్నింటినో కొనండి.

A. A. C.

విక్టరీ

వెల్డింగ్

ఎలెక్ట్రోడ్సు

నెం. విఇ/1142 ధరల జాబితాకు వ్రాసుకొనుడు.

అది మీకు పూర్తి వివరాలు తెల్పును

మీకు కావలసినవాటన్నింటికి ఆర్డర్లను పంపుకొనుడు.

సోల్ ఏజెంట్లు:

మార్షల్ సన్సు అండ్ కో.

(ఇండియా) లిమిటెడ్.

మెకానికల్ అండ్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్లు,

మద్రాసు & బొంబాయి.

"స్టార్ రంగూన్ డైమండ్సు"

ఇతర డైమండ్లకంటె మేలైనవి.

ఏ. సుబ్బరాయులుచెట్టి,

షరాఫ్ మర్చంట్.

బిగ్ బజార్ స్ట్రీట్, తిరుచినాపల్లి.

మరాపు లందరివద్ద దొరకును.

వరుడు కావలెను

గౌరవ కుటుంబమునకు చెంది, గృహ నిర్వహణమునందు తరిఫీదు పొంది, 14 సం॥ల యీడుకలిగి రూపవతియైన తెలుగుశెట్టి బలిజకులమునకు చెందిన (బళ్లారి) బాలికకు, మర్యాదస్తుడు, విద్యావంతుడు, సంపన్నుడైన యుక్త వయస్కుడగు వరుడు కావలెను.

వాక్సు, నెంబరు 477
C/o Andhra Patrika, Madras

టెండరు నోటీసులు

పాలకొల్లు మునిసిపాలిటీ ఉపయోగ

నిమిత్తం 1944-45 సంవత్సరమునకు కావలసిన (1) స్టేషనరీ సామానులు, లైటింగు సామానులకున్నూ (2) అచ్చు పనులకున్నూ సీలుచేసిన టెండర్లు 3-5-44 తేదీ సాయంత్రం 4 గంటలవరకు కమీషనరు గారికే తీసికొనబడును. టెండరుపత్రములు, ఫారములు మునిసిపల్ ఆఫీసులో రెండు రూపాయలు జమకట్టినమీదట పంపించబడును.

కమీషనరు.

గుంటూరు మ్యునిసిపాలిటీలో

1944-45 సంవత్సరమునకు చెయ్యవలసిన రోడ్లమరమ్మతుపనులకు సీలు వేయబడినటువంటి టెండర్లను యీ దినమ పంతకము చేసినవారు తమ ఆఫీసులో 2-5-44 మంగళ వారం మధ్యాహ్నము 12 గంటలవరకు తీసుకొనెదరు. ఫారము 1-కి రు 3-0-0 చొ॥న టెండరుఫారములు యీ దినమ పంతకము చేసినవారివద్దనుంచి కొని సదరు ఫారముల మీద టెండర్లు దాఖలు చెయ్యవలెను. టెండరుదారుపాట్టు రు 1200-0-0 రోడ్లు పనులను గురించిన వివరములు, షరతులువగైరా ఆఫీసు వుండే యేరోజునైనా మ్యునిసిపల్ యింజనీరుగారివద్దనుంచి పొందవచ్చును. ఆరోజున మధ్యాహ్నము 0-15 నిమిషములకు టెండరు దార్ల సమక్షములో టెండర్లు విప్పబడును.

మ్యునిసిపల్ ఇంజనీరు ఆఫీసు, గుంటూరు, 17-4-1944 — జే. కోదండరామరెడ్డి, మ్యునిసిపల్ యింజనీరు, గుంటూరు మ్యునిసిపాలిటీ

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్లబట్ట, నడుమునొప్పి, ఋతుసంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి

విజయ సింధూరము

మంచి బలమును కలుగజేయును

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసి, ఏలూరు.

రు. 50 లు బహుమతి

కుష్టు, బొల్లి వగయిరా

ఎంతమంది వైద్యులవల్లగూడా కుదరని కుష్టు, బొల్లి వగయిరా వ్యాధులు, యీ లోషన చికిత్సతో తప్పక నయమగును. కావున దీనిని వాడి మీబాధను పోగొట్టుకొనుడు. పైపూతకు, లోపలికి సేవించుటకు మందు ఖరీదు రు 4/-లు. స్మృతి తెలియని, పుండ్ల కుష్టు 60 మోతాదులు ఖరీదు రు 3/8/- బాటిలు యింగ్లీషులో వ్రాయుదు

SANJIWANI AUSHADHALAYA,
No. 44, P. O, Warisaligunj, (GAYA).

నెలకు రు 750/- లు సంపాదించుకోండి

నెలకు రు 750/- లు సంపాదించుకొనదలచిన చుడుపడనము గలవారు మా న్యూగోల్డు యేజన్సీ తీసుకోవలెను. ఈబంగారు నూటికినూరు పాళ్లు సంతృప్తికరంగా వుంటుంది, సచిత్రమైన కేటలాగు యేజన్సిషరతులు పుచితము. 6 తు॥ న్యూగోల్డు. 2 గాజులు, 2 చెవిపోగులు, 2 ఉంగరాలు క్రొత్త డిజైనులో చౌకధరకు శాంపిల్సుగా పంపబడును. 3(2-57)

NEW GOLD WORKS Ltd.. LAHORE.

మత్తే మతిరియాన
పానపరిమళము
కేసరి కలియన గ్యారంటీ పండు
40 సంవత్సరముండి ప్రసిద్ధి గాంచినది ఒక్క మాత్రదుకే గుర్తుగా ము
శాంపిల్ ప్యాకెట్ 0 20 40 మాత్రలపెట్టె 1 80
మద్రాస్ 2/2 అరుణాచలం అండ్ సన్స్ ప్రొపరైటర్స్ పాలవారికి ఫిట్రిక్షేకి. ఏజెంటులు దొరతేను

సుఖ ప్రసవానికి
ఇన గర్భిణులకు ఆపుబంగుపు. ఆకస్మిక దోషము, గర్భస్రావము, మున్నగు విపత్తులను పరిహరించి సుఖ ప్రసవమును కలిగించును. తల్లి శిశువుల ఆరోగ్యమును సంరక్షించును. గర్భసంరక్షణ క్షేమణములలో అద్వితీయమైనది.
మలబార్ ఆయుర్వేదిక్ వర్క్స్

గంటల పంచాంగం

తారణ సం॥ చైత్ర బ॥ అమా॥
1944 సం॥ ఏప్రిల్ 22 శనివారం
శ॥ అమా 3-10 రేవతి ప 10 49 వర్జ్యం తె 5-51 మొ

వైశాఖమాసము
శు॥ ప్రథమ ఏప్రిల్ 23 ఆదివారం
ఆ॥ ప్ర రా 1-29 అశ్విని ప 9-40 వర్జ్యం సా 7-6 మొ 8-39 కు.

ఆంధ్రపత్రిక
తారణ సం॥ చైత్ర బ॥ అమా॥
శనివారము

ప్రత్తి-గుడ్డలధర

చెన్నరాష్ట్రమున టెక్సుటైలు కమిషనరగు ఎస్. వేంకటేశ్వరన్ గారు, ఇటీవలనే ఉత్తరజిల్లాలో పర్యటన మొనర్చివచ్చిరి. ఆ సమయమున వారు, చేనేత పారిశ్రామికులనే గాక వర్తకులను నూడ కలుసుకొని వారి చిక్కులనుగొని యుండి రనియే తలంప వచ్చును. గుంటూరు జిల్లా సభయందు చేనేత పారిశ్రామికులీ సందర్భమున, నూలును, రంగులును లభింపక తామెటుల అల్లాడుచున్నది యు వివరించి యుండిరి. ప్రభుత్వము వారు నూలునకు గరిష్ట ధరల నిర్ణయించి అంతకు మించి విక్రయింపరాదని నిషేధించిన మాట వాస్తవమే. కాని, ఆధరలకు సరకు నొసగు వర్తకు లెక్కడ! కంట్రోలు ధరలకు సరకు నడుగుచో, "లేదని" తప్ప మరియొక జవాబు వినిపించుట లేదు. బొంబాయియందు పెద్దపెద్ద నూలు వర్తకులు, చిన్నవర్తకులకు గూడ కంట్రోలు ధరలకు విరాకరించి సరకును దాచుకొని యుండగా వారిని అధికారులే పట్టుకొని యుండిరి. ఈ రాష్ట్రమున పట్టణములయందును పల్లెలందును, దుకాణములయందు, ధరలు ముద్రింపబడిన వస్త్రమే కనుపింపదు. ముద్రలులేని మిల్లుబట్టలు విపరీతమగు ధరలకు విక్రయింపబడుచున్నవి. ఇక చేనేతవస్త్రములకు ధరల కంట్రోలులేదు. కనుక వాని ధరలు అధికముగ నున్నవని చెప్పకొనినను వినువారు కనుపింపరు.

వీనిలో, నూలు, రంగులు సంబంధించి నంతవరకు 'దొంగ మార్కెటు'లు ప్రబలుచున్న విషయమును టెక్సుటైలు కమిషనరు గూడ అంగీకరించెను. కాని, దానిని నివారించుటకు, సహకార సంఘముల నెలకొల్పుకొనుట దప్ప కమిషనరుగా రెట్టి సూచనల గావింపకపోవుట శోచనీయము. ఇట్టిసంఘములను పారిశ్రామికులు స్వేచ్ఛముగ నుండు కొన్ని ప్రదేశములందు మాత్రమే నెలకొల్పుకొనవీలగును. కుక్కువగనుండు, ప్రదేశములలోని పారిశ్రామికులకు వీలుగాదు. అదిగాక పారిశ్రామికులందరు సంఘముల నెలకొల్పుకొను సరికి కొంతకాలముగూడ పట్టకతప్పదు. అధికారులీసందర్భమున, గావించు సూచన పారిశ్రామికులలో ప్రతివారికిని గూడ, కంట్రోలు ధరలు నూలును అందచేయ గల్గినదిగ నుండవలెను. అట్లు కొలదిప్రజలకు ప్రతిపట్టణమునందును ఆహారపదార్థముల రేషనింగు నేర్పాటుచేయుచున్నపుడు, రాష్ట్రమునందంతను కలపి 5,6 లక్షలకంటె మించని చేనేత పని వారలకు పవ్యముగ నూలును పంచిపెట్టుట, అధికారుల శక్తి కతీతమగు విషయ మని తలంపము.

అదిగాక, బట్టలకు ప్రభుత్వము వారి రిపుడు నిర్ణయించిన వెలలు గూడ వివరీతముగ నున్నవి. ఈ దేశమున ప్రజలలో నత్యధిక సంఖ్యాకులగు వ్యవసాయకులు. వారు ఉత్పత్తిచేయు ఆహారపదార్థముల వెలలుగాని, ప్రత్తి మొదలగు పారిశ్రామిక పంటల ధరలు గాని 1941తో పోల్చినయెడల రెట్టింపుకంటె హెచ్చు లేదు. బట్టల ధరలు మాత్ర మిప్పటికిని మూడు నాల్గురెట్లు హెచ్చియున్నవి. ప్రజాబాహుళ్యమునకు బట్టలు సరసమగు వెలలకు లభింపవలెనన్న ఈ ధరలు ఇంకను సగము వరకైన తగ్గవలెను. గుంటూరు సభలయందు చేనేత ప్రారిశ్రామికప్రముఖులలో నొకరు సూచించినట్లు - ప్రత్తికి టీవల వరకు నిలచియున్న హెచ్చు వెలను అంగీకరించినను గూడ - మిల్లుయజమానులను, వర్తకులును సరసమగు లాభములతో తృప్తిపడినచో-ఇప్పటికంటె సగము వెలలకు బట్టను ప్రజల కందజేయవచ్చును.

ప్రత్తిధర ఇటీవల క్రమముగా తగ్గిపోవుచున్నది. బొంబయిలో మేనెల బటువాడా సరకు రు 420 వరకు తగ్గినది. ఇవి ఇంకనుపడిపోవు నని కరాచీయందలి ప్రత్తి వర్తకులు భయపడుచున్నారు. ధర రు 420 వరకు తగ్గుచో, ప్రభుత్వమువారే స్వయముగ సరకును కొనుటకు ప్రారంభించి ధరలను నిలబెట్టద మని ఇదివరకు ప్రకటించి యుండిరి. ఈ ధర 1941 సంవత్సరపు ప్రత్తి వెలలకు రెట్టింపు కంటెను కొంచెము తక్కువ. ఒక్క వర్తకుల యొక్క రక్షణకే గాక, ప్రత్తి సాగుదారులకు న్యాయముగు ధరల రాబట్టుటకు గూడ, ప్రభుత్వమువారీధరలను నిలబెట్టుటవసర మని అంగీకరించని వారుండరు. కాని ప్రభుత్వమువారు ప్రత్తిధరలయం దీ తగ్గుదల నవకాశముగ గొని, నూలు, బట్టల ధరలను గూడ తగ్గించి, బట్టల ధరలు ప్రజాబాహుళ్యము నకందుబాటులో నుండు నటునర్చి ప్రజల కష్టముల కొంతవరకైనను తొలగింపవలెను.

ఏడ్రియాటిక్ తీరంలో సంఘర్షణలు

శత్రుసన్నయిలేవులపై దాడులు

లండను, ఏప్రిలు 20:

మిత్రరాజ్యదళములు కొన్ని ఏడ్రియాటిక్ కోస్తాలో దాడులకై వెళ్లగా, శత్రువుచే కనిపెట్టబడినవి. సంఘర్షణలతో చాలమందిని గాయపరచి, 16 గురిని ఖైదీలుగా పట్టి తెచ్చినవి. ఇతరరంగములన్నింటిలోనూ గస్తీదళములు, పిరంగిదళములు చురుకుగా చర్యలు జరుపుకున్నవి.

ఏడ్రియాటిక్ తీరంలో కాసినో రంగంలో మరఫిరంగి, మోర్టార్ ద్వంద్వ యుద్ధములు నిన్న, జరిగినతావులో జర్మనులు ప్రచారకరపత్రములను వెదజల్లిరి.

బల్గేరియాలోని రైల్వే కేంద్రంపై దాడి

బల్గేరియా రైల్వేకేంద్రమును ఫ్లోవ్ డివ్ మీద రాత్రి హాలిఫాక్సు విమానాలు దాడి జరిపినవి.

గార్గ్లియానో అనునుభాగాన కర్మాగారాలు కాలుచున్నవి అమోకనలని ఇప్పుడు తెలియవచ్చింది. ఇంతవరకు బ్రిటిషువారు అక్కడ వుండినవని అనుకోనం జరిగింది.

జర్మను సన్నయిలేవులను లెగ్‌హార్న్, పిసాంబిసా, సాన్ రెమోలమీద మిత్రరాజ్యవిమానాలు పెద్దదాడులు జరిపినవి.

భారతవిప్లవోద్యమం చరిత్రలో సాటిలేనిది

ఇండియావిషయమై అమెరికా సంయుక్తరాష్ట్రాల వైఖరి ఏమి?

జాన్ గంథరు సతి ప్రశ్న

'భారతదేశంలో విప్లవం' అనే పుస్తకంలో జాన్ గంథర్ సతి భారత స్వాతంత్ర్యోద్యమాన్ని గురించి ఈ క్రింది భావాలను ప్రకటించింది:—

రాజప్రతినిధిద్వారా భారతదేశాన్ని పరిపాలించటానికి బ్రిటిషు సార్వభౌముడికి భగవద్దత్తమైన హక్కున్నదను పుక్కిటి పురాణాన్ని మిత్రరాజ్యాల వారు బలపరుస్తారా? భారత దేశాన్ని గురించి మిత్రరాజ్యాల వైఖరి ఏమని? ఈ శతాబ్దంలో కూడా 19 వ శతాబ్దం యొక్క సామ్రాజ్యవిధానాన్ని అనుసరించే బ్రిటిషుసామ్రాజ్యమొకటుంటుంది. విస్తీర్ణంలోగాని, జనసంఖ్యలోగాని మిత్రరాజ్యాలన్నిటికంటే శక్తివంతమై తమ స్వాతంత్ర్యంతోబాటు భారత స్వాతంత్ర్యంకొరకు కూడా పోరాడుతున్న రష్యా, చైనా దేశాలు మరొకవంక. భారతదేశంలో బ్రిటిషువారి పెత్తనం తొలగించడం రష్యా, చైనాలయొక్క జాతీయ విధానంలోని ప్రధానాంశం. ఇప్పుడేగాదు, యిక ముందు గూడ ఈ రెండు దేశాల విధానం ఇదేవిధంగా వుంటుందని 150 సంవత్సరాలుగ ఆంగ్ల-రష్యా సంబంధంగాని, ఆంగ్ల-చైనా సంబంధంగాని ఏ మాత్రం ఎరిగినవారైనా గ్రహించకతప్పదు. బ్రిటిషువారి సామ్రాజ్య నైమనస్యాన్ని ధిక్కరించ గలిగినట్టయితే, ఐరోపా, దక్షిణ అమెరికా జాతులు కూడా భారత స్వాతంత్ర్యంపట్ల సానుభూతి కను పరచగలవు.

ఇండియాఅమెరికా వైఖరి

ఐతే, ఇండియా సంయుక్త రాష్ట్రాలయొక్క వైఖరి ఏమిటి? ముందు వెనకలు ఆలోచించకుండా, మనిషికి మించిన శివంతో మిత్రరాజ్యాల కార్యత్వాన్ని తలపై బెట్టుకున్న సంయుక్త రాష్ట్రాలమాటేమిటి? భారత విప్లవోద్యమాన్ని మనం ఆమోదిస్తామా లేదా? ప్రపంచంలో ఏదైతే దుష్టమని మనం నమ్ముతున్నామో దాన్నంతా ధ్వంసం చేసేందుకే గదా ఈ యుద్ధంలో మనం నిమగ్నులమైవున్నది! దుష్టసంహారంతోబాటు, శిష్టసంహారం కూడా మనచేతులమీదుగా జరగరాదు.

భారత విప్లవోద్యమం బయలుదేరినప్పుడేగాదు, ఇప్పటికి గూడా ఆ ఉద్యమం ఉత్పన్నమైనదే. బహుశా విప్లవాలన్నీ 'మంచివి' గానే ప్రారంభమౌతవి. విప్లవంయొక్క పుట్టుకలో స్వతస్సిద్ధంగా పాపంవుండదు—క్రమక్రమంగాపాపం పేరుకుంటుంది. రాజకీయ ప్రజాస్వామికంకోసం ప్రారంభించి విప్లవం బయలుదేరింది. ఆర్థిక ప్రజాస్వామ్యంకోసం రష్యన్ విప్లవం జనించింది. 'మానసిక ప్రజాస్వామ్యం'కోసం భారత విప్లవం జరుగుతున్నది. సహజోత్కర్షతా, సానుభూతులద్వారా ఆర్థిక, రాజకీయ అన్యోన్యవిరుద్ధశక్తులకు సామరస్యాన్ని జనింపచెయ్యటానికి భారత విప్లవం ప్రయత్నిస్తున్నది. రేడియం యొక్క శక్తివలె, నిపుణవంతమైన ప్రయోగంచేత అంతర్జాతీయ వ్యవహారాల్లో సామరస్యం సత్ఫలితాల నివ్వవచ్చును.

సాటిలేని వుద్యమం

ప్రపంచచరిత్రలో ఇంతవరకు భారత విప్లవోద్యమంతో సాటి మరొకటిలేదు. ద్వేషంగానీ, క్రౌర్యంగానీ, మోసంగానీ, హత్యలుగానీ, రహస్యభటనియోగంగానీ లేకుండా, నిర్వహించబడుతూన్న విప్లవోద్యమ మిది. మామూలు విప్లవోద్యమాలకు సహజమైన దౌష్ట్యాన్ని యావత్తూ పరిహరించిన ఉద్యమమిది. లక్ష్యసిద్ధికై సక్రమ పద్ధతులు నవలంబించిన ఉద్యమమిది. ఉభయకక్షీదారులూ కడకు పరస్పర సహకారంతోనూ, అన్యోన్య మైత్రితోనూ మెలగడం ఈ వుద్యమంయొక్క పరమావధి.

భారత విప్లవోద్యమానికి రెండు స్వరూపాలున్నవి. ఒకటి ఆంతరంగికము. రెండవది బాహ్యము. ఆంతరంగికంగా, భారతదేశం ఆధునిక స్వాధీన ప్రజాస్వామ్యాన్ని స్థాపించుకొనగోరుతున్నది. రక్తపాతంలేకుండా, యుద్ధం చెయ్యకుండా బ్రిటిషువారి సుప్రిట్లో నుంచి తప్పించుకోవలెనని ఇండియా సంకల్పం. యుద్ధం చెయ్యక పోవటం యుద్ధంలో గెలవలేమన్న భీతిచే కాదు. మీదుమిక్కిలి, యుద్ధంలో గెలవగలమన్న మిక్కిలిమైన ధైర్యంచేతనే. భారతీయుల వాదనిన్యాయ మీవిధంగా వుంటుంది.

"మేము 39 కోట్ల ప్రజలంవున్నాము. మూడు పురాతనమైన, మహత్తరమైనజాతి. పరాధీనులమైనాం. కాని, ప్రస్తుతంమాలో పునరుజ్జీవనం ఏర్పడింది. తిరిగి, యావనంలో కొచ్చాము. బలాన్ని సమకూర్చుకున్నాము. కొంతవరకు మా దేశాన్ని పారిశ్రామికంగా వృద్ధిజేసుకున్నాము. యంత్ర పరికరాదులచేత, ఆధునికతను పెంపొందించుకున్నాము. భారతయోధులు ప్రపంచరంగాల్లో ధైర్య సాహసాలతో పోరాడి, విజయపరంపరలను చూరగొన్నారు. అమెరికా సంయుక్త రాష్ట్రాలు, రష్యా, చైనాలు స్వతంత్రమైన యావత్ప్రపంచమూ మా స్వాతంత్ర్యాశయాన్ని సానుభూతితో తిలకిస్తున్నది. తుదకు మమ్ముద్దగలవారెవ్వరూ లేరు.—ఇండియాలో బ్రిటిషు సామ్రాజ్యాధికారానికి చిహ్నమైన 500 మంది బ్రిటిషుపరిపాలకులు కూడా మా కడ్డుపిలవలేరు. విప్లవోద్యమనిర్వహణ పద్ధతులు మేమెరగనివికావు. అధికారం కైవశం చేసుకోటం ఎట్లాగో మాకు చేర్పకలిగిన అవసరంలేదు. లెనిన్ ఏ విధంగా అధికారాన్ని లాగుకున్నాడో, హిట్లరు, ముసోలినీలు ఏ విధంగా అధికారాన్ని హస్తగతం చేసుకున్నారో, క్రాంవెల్, నెపోలియన్, వాషింగ్టనులు సైతం ఏ విధంగా అధికారాన్ని సంపాయించుకున్నారో మాకు తెలియకపోలేదు. మీరుగాని, మేముగాని ఆటనకులమూ, పసుప్రాయులమూ కాము. ఉభయులూ నాగరికులము, పరిణతబుద్ధులము, చరిత్రానుభవం కలవారం. ప్రపంచ చరిత్రనుంచి అనేక నీతులు నేర్చుకున్నవారం. ప్రాచీన ప్రపంచ పద్ధతులన్నీ మనపు ఉభయులకూ కొట్టిన పిండి. తిరిగి తిరిగి వాటినే మనం అవలంబించక తప్పదా? హత్యలూ, మాత్సర్యాలూ, సంఘర్షణలూ, సంక్షోభాలూ మొదలైనవాటినుంచి తప్పించుకొని, మైత్రితో శాంతిస్థాపనను మనం సాధించలేమా."

1930 లో భారతస్వాతంత్ర్యప్రకటన జరిగిందిమొదలు ఈవిధమైన మనస్తత్వంతోటే భారతస్వాతంత్ర్యోద్యమం నిర్వహించబడుతున్నది.

భారతస్వాతంత్ర్యం అనివార్యం

భారతదేశం స్వాతంత్ర్యాన్ని సంపాదించుకోటానికి సిద్ధంగా వుంది.

ఐనా, భారతస్వాతంత్ర్యం ఇంగ్లండు యొక్క దయాదాక్షిణ్యంగా లభించబోదు. భారతీయులు, స్వయంగా దెమటలోడ్చి, రక్తంకార్చి, కన్నీళ్లుగార్చి, స్వప్రయత్నంచేత దానిని గడించుకోవలసి వుంటుంది. భారతజాతియొక్క వాదాన్ని పూర్తిగానిని, సంయుక్త రాష్ట్రప్రజలు ఇంగ్లండులోని ప్రజాభిప్రాయాన్ని మార్చటంద్వారా బ్రిటిషువారు ఇండియాలో తాము అధికారం వదులుకొని, భారత ప్రజాప్రతినిధి ప్రభుత్వానికి అధికారం అప్పగించుట సంభవమని నేను తలంచను. భారత ప్రజాప్రతినిధి ప్రభుత్వమేగనక సంపూర్ణంగా తోడ్పడిట్టయితే, ఇండియాలో మిత్రరాజ్యాలవారికి పరిష్కరించవలసిన సమస్యలేవీ వుండవు. యుద్ధాన్ని, యుద్ధానంతర శాంతిని జయించే పనిని చెంటనే నిర్వర్తించవచ్చు. కాని, ఇండియాలో బ్రిటిషువారట్టి విధానాన్ని అవలంబించటానికి బ్రిటిషు విదేశాంగ పద్ధతిలో విప్లవంరావాలి. అలాంటి విప్లవం రాగలదా? ('హిందూ'నుంచి)

సెబాస్టపోల్ కొండపై సోవియట్ సేనల దూకుడు

నగరంవెలుపలి శత్రువిమానాశ్రయం కొఱకు రష్యనుదళముల తీవ్రయత్నం

మాస్కో, ఏప్రిలు 20: సెబాస్టపోల్ నగరం సమీపంలోని మాలకోవ్ కొండను ఆధీనం చేసుకోడానికి రష్యన్ బలములు తీవ్ర ప్రయత్నం చేస్తున్నవి. ఫిల్లీకొండ యెక్కితే నగరమంతా కనుపించినట్లుగానే మాలకోవ్ కొండమీది నుంచి సెబాస్టపోల్ బాగా కనుపిస్తుంది.

ఈ కొండకద్ద జర్మనులు బహు కట్టుదిట్టంగా సంరక్షణ సన్నాహం చేసివున్నారు. సెబాస్టపోల్ నుండి కనుచూపు మేరలోకి రష్యనుసేనలు వచ్చినప్పటినుంచీ జర్మనులు తమ సంరక్షణలను మరింత నిష్ఠరింపజేసినారు.

సెబాస్టపోల్ దక్షిణాన బాలక్లావా నుండి వచ్చిన జనరల్ ఎరమెంకోసైన్యం రెండుగా చీలింది. ఒకభాగం తిన్నగా నగరంవైపుగ పోతున్నది. మరొకటి నగరం దక్షిణాన ఒకటి రెండు మైళ్లలోగల పెద్ద విమానాశ్రయంమీదకు పోతున్నది. ఈ విమానాశ్రయం రష్యనుల అధీనమైతే, సెబాస్టపోల్ పై బాంబుకర్షణ కుంభవృష్టి కాగలదు.

కాస్‌స్టాంజా రేవు సమీపంలో, మరికొన్ని ఇతరరేవుల సమీపంలో సోవియట్ విమానాలు మందుగనులను మోటినవి. (కాస్‌స్టాంజా నల్లసముద్రతీరంలోని రుమేనియా రేవు) క్రిమియాలోనుండి శత్రుసైన్యాన్ని బాటించి నాలకు అక్కడివి పశ్చిమానికి దెబ్బతిని అమాంతం ఎగిరిపోయెను.

మాస్టీక్ మొదిపోరు

స్టాలిన్‌గ్రాడ్ జర్మను జనరల్ మాన్‌స్టైన్ అతి మొండిగా పోరి, రెండు వైపులనుంచీ గట్టి ఎదురుదెబ్బలు తీస్తూనేవున్నాడు. టాంకులను, మోటారు వంటి దళాలను యుద్ధరంగంలో విసిరివేస్తున్నాడు. రష్యను దళములు ఈ ఎదురుదాడులను జయప్రదంగా ఎదుర్కొన్నవి.

లట్వియా రైల్వేజంక్షనుపై దాడి

లట్వియాలోని గుల్‌బెర్న్ రైల్వే జంక్షనుపై ఎస్టోనియాలోని ఒక రైల్వే స్టేషన్ పైని సోవియట్ విమానాలు దాడి జరిపినవి. జర్మను మైలికవాహక (రైల్) శకటములపై బాంబులు పడినవి. మొత్తంమీద రష్యన్ రంగములలో కలిసి నిన్న 65 శత్రువిమానాలు కూలినవి, 29 జర్మను టాంకులు తెచ్చగొట్టబడినవి.

లండను, ఏప్రిలు 20:

గురువారం అర్ధరాత్రి నెల్లహారు జామున కొయిసెర్కుగా వచ్చిన పెద్ద బలగములు, పెరుమోలలు ఇంగ్లీషు చానలు కోస్తాప్రాంతాల నున్న పట్టణములను పిడిగుండాలించెను. వీటికి కారణమేమో తెలియలేదు. శనివారం బాగ్రిహూడా ఇలాగే జరిగినవి. మిత్రదేశాన జాడులు కలయి ప్రాంతాలందు జరిపిన దాడులకల్ల ఇవి జరియుచుండు.

బ్రిటిషువారు భారతదేశమును వదలి వెళ్లుచో!

సర్. ఆల్‌ఫ్రెడ్ వాట్సను హెచ్చరికలు

లండను, ఏప్రిలు 20:

బ్రిటిషువారు భారతదేశమును వదలి పెట్టించిన యెడల ఆదేశములో భారీ ఎత్తున అంతర్యుద్ధము జరుగు నవకాశము కలదని నేను ఈస్టిండియా అసోసియేషనులో సమస్యలించుచు సామ్రాజ్యపత్రికా ప్రతినిధుల సంఘ భారతశాఖ మాజీ అధ్యక్షుడును, కలకత్తా స్టేట్సుమెను పత్రిక మాజీ సంపాదకుడును సర్ ఆల్‌ఫ్రెడ్ వాట్సన్ గారు నుడివిరి. (రాయిటర్.)

శతఘ్నుల పోరాటము

డోవరు, ఏప్రిల్ 20:

గురువారం అర్ధరాత్రికి ఒకగంట పూర్వము ఇంగ్లీషుచానలు మీదుగా, బ్రిటిషు జర్మను పెద్ద బాటరీరంగుల పోరాటము జరిగెను. బ్రిటిషు కోస్తాపిరంగులు జర్మను నౌకలమీద 80 పర్యాయములు ఫిరంగులను కాల్చెను. కెలయిలో, కేపు గ్రిజునేజులో ఉన్న జర్మనులు ప్రతీకారంగా కాల్చిరి.

రాయిటర్

ధర్మవరం తాలూకా ఆంధ్రసభ

ధర్మవరం, ఏప్రిల్ 21:

ఈ నెల 25 న ధర్మవరం తాలూకా ఆంధ్రమహాసభసమావేశం ధర్మవరంలోనే, గ్రామపంచాయితీల సభ 26 న సంటిమర్రు గ్రామం గాజిచర్ల హరిసర్వోత్తమరావుగారి అధ్యక్షతన జరుగును. (స్వ. వి.)

లోకోద్ధరణ సంఘం: ఇండియాకుసహాయం

కామన్సు సభలో ప్రశ్నలు

లండను, ఏప్రిల్ 20:

త్వరలో మిత్రరాజ్యాలు లోకోద్ధరణసంఘ సమావేశం జరగబోతున్నది కదా భారత దేశ ఆర్థిక అవసరాలను గురించి కూడా ఆ సమావేశంలో చర్చించడానికి ప్రభుత్వం అనుమతి ఇస్తుందా అని కామన్సు సభలో కామ్రేడ్ సభ్యుడు సోరెన్సన్ గారు ఇండియా మంత్రి అమెరీగారిని ప్రశ్నించారు. లోకోద్ధరణ సంఘసమావేశంలో ఏ సమస్యలను గురించి చర్చించాలనే విషయాన్ని నిర్ణయించగలిగింది బ్రిటనుకాదని అమెరీగారు సమాధానం చెప్పారు. శత్రుఆక్రమణ నుంచి విముక్తి చేయబడిన రాజ్యాలకు సహాయాన్ని అందజేయడానికే లోకోద్ధరణ సంఘం ఉద్దేశింపబడిందనీ, క్షామం, వ్యాధి వ్యాపించిన ప్రాంతాలకు కూడా సహాయపడాలనే సూచనలు కొందరి ద్వారా చేయబడుతున్నవనీ కూడా అమెరీ మంత్రి అన్నాడు.

భారత కేంద్ర శాసనసభ, అమెరికను కాంగ్రెసు లోకోద్ధరణ సంఘ సహాయం భారతదేశానికి గూడా వర్తించాలని తీర్మానించినవిషయం అమెరీగారికి తెలుసునా అని సోరెన్సన్ ప్రశ్నించారు.

భారతదేశానికి సహాయం అందజేయడానికి నౌకలు అవసరమనీ, లభ్యమయిన నౌకలను సరఫరాల నిమిత్తం ఇదివరకే కేటాయింపు చేయడమైనదనీ, మిత్రరాజ్యాలు ఇవ్వగల నౌకాసహాయం మాత్రమే లోకోద్ధరణసంఘానికి వున్నదనీ అమెరీగారు సమాధానం చెప్పారు.

భారతశాసనసభ, అమెరికన్ కాంగ్రెస్ ఇండియాకు సహాయపడాలని తీర్మానించిన మాట నిజమేనని అమెరీగారు ఒప్పుకున్నారు.

సోరెన్సన్ గారిని భారతదేశానికి పంపించివేయడం అటు భారతదేశానికి, ఇటు సోరెన్సన్ గారికికూడా మంచిది కాదా అని కన్సర్వేటివ్‌పక్ష సభ్యులు ఆస్టర్ పతి ఫలోక్తి విసిరింది.

(సభ్యులలో నవ్వు)

పునర్నిర్మాణ విధానం

భారత ప్రజల భావి ఆరోగ్యాభివృద్ధిని గురించీ, వ్యవసాయ, పారిశ్రామికాభివృద్ధిని గురించి కార్యక్రమాలను నిర్ణయించడానికి ఆలోచనలు జరుగుతున్నవా అని కన్సర్వేటివ్ సభ్యులు వార్డ్ కన్య ప్రశ్నించింది. సర్ రామస్వామి మొదలియార్ గారి అధ్యక్షతన పునర్నిర్మాణ సంఘంవారు ఈ అంశాలను గురించి ఎడతెరిపి లేకుండా ఆలోచిస్తున్నారని అమెరీగారు సమాధానం ఇచ్చారు. వీటివిషయమై బహిరంగ ప్రకటనచేయబడకుండా అని వార్డకన్య అడిగింది. డాక్టర్ల సంఖ్యను, వైద్యవిద్యా ప్రమాణాన్ని ఎక్కువ చేయడానికి తగిన చర్యలు తీసుకోబడుతవని అమెరీగారు బదులు చెప్పారు.

బ్రిటిషు అధినివేశాలు

1-వ పేజీ తరువాయి

వులు, ముస్లిములు అని అనుకోవలసిన అగత్యంవుండదు.

ఆదేశ ప్రజల ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతూ, సామ్రాజ్య దేశాలన్నిటి వస్తువిక్రయములకు మంచి అవకాశమును కల్పించుకొంటిమి. సామ్రాజ్య విచ్ఛిన్న విషయంలో చర్చిల్ అభిప్రాయంతో తాము పూర్తిగా ఏకీభవిస్తున్నాము. అమెరికను విమర్శలను తృప్తిపరచడానికి సామ్రాజ్యాన్ని కూలద్రోసే పద్ధతికి చేనొప్పవలెను.

యుద్ధానంతరము అమెరికాకు విక్రయస్థావరములు కావలసివున్నవి. అయితే మన సామ్రాజ్య స్థావరములలోకి రావలసివున్నదా? అధినివేశములతో అమెరికా విడి విడిగా ఒడంబడికలు చేసుకొనవలెనని ఆ దేశీయులు కొందరు సూచిస్తున్నారు. కాని అది బ్రిటనుకు అధినివేశములకు చాల ప్రమాదకరమగును.

ఉప్పాకు ఎవరి పార్టీకారాదు

అధినివేశములలో ఒక అధినివేశంగా బ్రిటన్ వుండిపోవలెనని, డొమినియన్ ఆఫీసు తీసివేయవలెననీ, సోవియట్ రష్యాకు లేక అమెరికాకు లేక మరేపెద్ద ప్రభుత్వానికి ఎదటిపార్టీగా ఒక ప్రభుత్వ కూటంతో బ్రిటను తీసుకుపోరాదని సర్ నాన్ బాట్లర్ సూచించెను.

చర్చకుగినిసిపిపి విల్ ప్రతిపాదనను ప్రభుత్వం అంగీకరించిందని వ్యాపార శాఖామంత్రి డాల్టను తెలియజేసెను. సామ్రాజ్యంలో అన్నిభాగములలోనూ జీవనప్రమాణాలలో హెచ్చింపును కలుగజేయడం, అందరికీ చేతినిండా పని కల్పించడం కర్తవ్యమని డాల్టన్ చెప్పెను.

బొంబాయి మార్కెట్ ధరలు

బొంబాయి, ఏప్రిల్ 21:

పెండి పోయను	189-2-0
,, పెటిల్కాటు వాయిదా	187-2-0
బంగారు పోయను	75-4-0

స్వస్తిక్ ఆయిల్ మిల్స్, లిమిటెడ్., బాంబాయి, బొంబాయి 15. బ్రాంచిలు: 21 బ్లేరీస్ స్ట్రీట్, కలకత్తా.

TOOLS

"లెస్ లియే"

పనిముట్ల శ్రేష్ఠతను వెల్లడించు ప్రేమమార్కు.

*

శ్రేష్ఠమైనట్టియు, సక్రమముగా తయారు చేయబడినట్టియు పనిముట్టుతో పనిచేయుటకు సంతోషముగానుండును. కార్మికునకు ఈ విషయము బాగుగా తెలియును. అందుచేతనే కార్మికులు "లెస్ లియే" పనిముట్లే కావలెనని కోరుచుందురు.

లెస్ లియేలో వివిధరకముల పనిముట్లు ఉన్నవి:- వివిధరకముల సత్తులు, బరమా, చేతి రంపములు, తడిలేర రంపములు, కొడళ్లు, పారలు, పట్టెలు, వివిధరకముల వ్యవసాయపరికరములు గలవు

సక్రమమైన టెంపరతోకూడిన శ్రేష్ఠమైన ఉక్కుతో తయారుచేయబడినవి.

LESLIE TOOLS
M. LESLIE & CO. (PUNJAB) LTD. LAHORE

దిల్లీలు. దిల్లీ అండ్ లో. (ఎంపాయ) లిమిటెడ్. గ్రాండ్ ట్రంకురోడ్, లాహోరు. క్లయివ్‌స్ట్రీట్, కలకత్తా, పూనా, బొంబాయి.

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegrams: "Santha" Trichinopoly.

ఒరిజినల్

శాంతా వజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు రిజిస్టర్డు

నెం. 61228 రు నెం. 61228 రు

కమ్మల్ సైజు కమలం 1-కి రు. 1-8-0 జేరిసైజు కమలం 1-కి రు. 1-4-0

కమ్మల్ సైజు రాయల్ స్టార్ వజ్రములు జేరిసైజు కమలం 1-కి రు. 1-4-0

కమలం 1-కి రు. 1-8-0

రాళ్లుపెట్టిన నగల ఆర్డర్లు బట్టి చేసి ఇవ్వబడును. బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్హులు నాయుడు,

షరాఫు వ్యాపారం. పెద్దబజారువీధి, తిరుచినాపల్లి.



ఐ.సి.ఎస్. ఉద్యోగికేసు

స్టూఅర్టు రిపోర్టులను చూచుటకు కోర్టు అనుమతి

రాజమహేంద్రవరము, ఏప్రిల్ 19:

శ్రీ టి. యస్. స్వామినాథన్ ఐ. సి. యస్. శ్రీ కె. అచ్చుతరామయ్యగార్ల మీద తేబడిన క్రిమినలు కేసులో నిన్న ఇద్దరు ప్రాసిక్యూషను సాక్షులను స్పెషల్ మేజస్ట్రేటు రావుబహద్దరు టి. యస్. రాజమయ్యగారు విచారించిరి.

స్టూఅర్టు డాక్యుమెంటుల గురించి, తదితర రిపోర్టులగురించి ప్రభుత్వంవారు ఏమి ప్రివిలేజి కోరలేదు. రిపోర్టులను కోర్టుకు పంపిరి. స్టూఅర్టు రిపోర్టులను పరిశీలించుటకు అనుజ్ఞ నిమ్మని స్వామినాథన్‌గారి వకీలు శ్రీ రావుబహద్దరు అవసరాల రామారావుగారు ఏప్రిల్ 17 వ తేదిని పిటిషను దాఖలుచేసిరి. చూచుటకు వీలు లేదని పబ్లికు ప్రాసిక్యూటరు శ్రీ రెబ్బాప్రగడ సుబ్బారావుగారు నడివిరి. ఈ సందర్భమున ఆర్గ్యుమెంటులను నిన్న మేజస్ట్రేటుగారు వినిరి. స్టూఅర్టు రిపోర్టులను చూచుటకు అనజ్ఞ నిచ్చిరి.

సాక్షులవిచారణ

తుంగపాడు కాపరస్థులను శ్రీ ఏ. గంగరాజుగారిని 122 వ ప్రాసిక్యూషన్ సాక్షిగా విచారించిరి.

రాజమండ్రి తాలూకా హెడ్డు అక్కౌంటెంటు శ్రీ యం. అప్పల రాఘవాచారిగారిని 123 వ ప్రాసిక్యూషన్ సాక్షిగా నిన్న విచారించిరి. డేబుకు, బ్యాంకు చెలాను బుక్కు తమదగ్గర వుండునని సాక్షి చెప్పెను. ఏడు చలానులను చూపించగా అవిఅన్నియు దొంగచలానులనియు, రెండవ ముద్దాయి దస్తూరిలో నున్నదనియు సాక్షి చెప్పెను. ఈ చెలానుల సొమ్ము మొత్తము సుమారు 300 రూపాయలు. ఈ చలానులు ఏడు సుమారు 1½ సంవత్సరము మీద సద్దబడివున్నవి.

శ్రీ స్వామినాథన్‌గారి వకీలు రావుబహద్దరు అవసరాల రామారావుగారు క్రాసుపరీక్ష చేయగా 1940 16 వ జూలయి తేదిగల 477 నెంబరు చలాను దొంగచలాననియు, అది రెండవ ముద్దాయి దస్తూరిలో నున్నదనియు సాక్షి చెప్పెను. ఈ చలాను సొమ్ము 80 రూపాయలూ, శ్రీ కె. కే. చారు ఐ. సి. యస్. గారు జాయింటు మేజస్ట్రేటుగానున్న రోజులలోనిది యీ చలానూ.

శ్రీ ఇ. యల్. వుడ్డు ఐ. సి. యస్. శ్రీ బి వీరభద్రయ్యగార్ల కాలమునకు జేదిన 400-రూపాయల రీఫండు వౌచరునుగురించి ప్రశ్నింపగా యస్. యల్. ప్రకాశరావు అనెడి పేరు రీఫండు వౌచరు మీద తరువాత వ్రాయబడినదనియు, యీ డిపోజిట్టు చలాను దొంగచలాననియు సాక్షి చెప్పెను. దస్తూరి రెండవ ముద్దాయిదని చెప్పిరి.

ఈ సాక్షి క్రాసుపరీక్ష పూర్తి అయిన పిమ్మట వేటికి విచారణ నేటికి ముగిసెను. (స్వ. వి.)

19 వ తేది విచారణ

శ్రీ టి. యస్. స్వామినాథన్ ఐ. సి. యస్, కె. అచ్చుతరామయ్యగార్ల మీద తేబడిన క్రిమినలుకేసులో నేడు 19-4-44 ప్రాసిక్యూషన్ పక్షమున యిద్దరు సాక్షులను స్పెషల్ మేజస్ట్రేటు రావుబహద్దరు టి. యస్. రాజమయ్యగారు విచారించిరి.

రివిన్యూ ఇన్‌స్పెక్టరు సత్యనారాయణగారిని ప్రాసిక్యూషన్ పక్షమున 124 వ సాక్షిగా విచారించిరి. 1941 నవంబరు 24వ తేదిని సాయంకాలము 4 మొదలు రాత్రి 10 గంటలవరకు స్వామినాథన్‌గారు మండపేట ట్రావిలర్సు బంగాలాలో బసచేసిరని సాక్షి చెప్పెను.

రాజమండ్రి నెం 1 టవున్ పోలీసు స్టేషను సబ్‌ఇన్‌స్పెక్టరుగారను జనాబ్ ఎం. ఏ. అజీజుసాహెబుగారిని ప్రాసిక్యూషన్ పక్షమున 125 వ సాక్షిగా విచారించిరి. నెంబరు 1 టవున్ పోలీసు స్టేషనువారు రిజిష్టరుచేసిన 21 మొదటి ఫస్టు ఇన్‌ఫర్‌మేషన్ రిపోర్టులను కోర్టులో అజీజుసాహెబుగారు దాఖలుచేసిరి.

శ్రీస్వామినాథన్‌గారి పక్షమున రావుబహద్దరు అవసరాల రామారావుగారు క్రాసుపరీక్షచేయగా రెండవ ముద్దాయి అచ్చుతరామయ్యగారిమీదను, జోస్యుల యజ్ఞనారాయణగారిమీదను నెంబరు 1 టవున్ పోలీసుస్టేషనువారు ఆరు మొదటి ఇన్‌ఫర్‌మేషన్ రిపోర్టులను రిజిష్టరుచేసిరని సాక్షి చెప్పెను. ఈ యన్ ఐ. ఆరులను కోర్టులో దాఖలుచేసిరి.

ఈ క్రాసుపరీక్ష పూర్తిఅయిన పిమ్మట వేటికి విచారణ ముగిసెను. (స్వ. వి.)

భీమవరం పంచాయతీబోర్డు

భీమవరం, ఏప్రిల్ 16:—

భీమవరం పంచాయితీబోర్డు 2, 3, 8 వార్డులయొక్క ఖాళీస్థానములకు శ్రీ కొమ్మిశెట్టి సర్రాజు, శ్రీ చుండూరి నారాయణమూర్తి, నల్లం నారయ్యగార్లు పోటీలేకుండా ఎన్నుకోబడినారు.

ఏలూరు

ఏప్రిలు 16:

గత రాత్రి కో-ఆపరేటివు స్టోర్సు పవరు పేట బ్రాంచిలో దొంగలుపడి, సుమారు రు 40/- కిమ్మతుగల వస్తువుల దొంగిలించిరి. (స్వ. వి.)

బల్లారిపురపాలకసంఘం

ప్రశంసాతీర్మానములు

బల్లారి, ఏప్రిలు 20:

బల్లారిపురమునకు అనతికాలములో అభివృద్ధికరమగు మార్పులుచేసి, సర్వతోముఖాభివృద్ధిని చూపినందులకు కమీషనరైన శ్రీ కె వెంకటాద్రి చౌదరిగారి సేవ నుద్గమించుచు, వారికి సంవత్సరము గోడలపై రాజమండ్రికి వచ్చిన బదిలీకి విచారము తెలుపుచు, ప్రభుత్వమువారు కమీషనర్లను కనీసము మూడుసంవత్సరములైన ఒక స్థలములో బదిలీలులేకుండా పెట్టవలెనని కోరుచూ, నిన్న జరిగిన పురపాలక సంఘ సమావేశములో తీర్మానము జరిగెను.

ఛేర్మెన్ డి. ఎ. రవూఫ్‌గారధ్యక్షులు, శ్రీ గుడుదూరు తిమ్మప్పగారు శ్రీ చౌదరిగారి సేవను కొనియాడిరి.

చౌదరిగారు కౌన్సిలువారొసంగిన హృత్పూర్వక సహకారమునకు కృతజ్ఞత తెల్పిరి.

తీర్మానము ఏకగ్రీవముగా అమోదింపబడెను.

ఢిల్లీ ఇంపీరియల్ కౌన్సిలు ఆఫ్, అగ్రికల్చర్ వారములకు తెచ్చిన కంపోస్టు స్కీమును బల్లారిలో పబ్లిసిటీకి తెచ్చి, నిరుపయోగముగానుండిన చెత్త, మూత్రపురీషములను సారవంతమగు ఎరువుగా మార్చిన శానిటరీ ఇన్‌స్పెక్టరు ఆర్. లోకనారాయణరావుగారి ప్రతిభను శ్లాఘించుచూ కౌన్సిలువారు మరియొక తీర్మానమును ఏకగ్రీవముగా ఆమోదించిరి. తీర్మానపు నకళ్లు డైరెక్టరు ఆఫ్ పబ్లిక్ హెల్త్ రావు రంగస్వామిగారికి పంపుటకు నిశ్చయింపబడెను.

మ॥గో॥ రెడ్‌క్రాసునిధికి రు 78 వేలు

ఏలూరు, ఏప్రిల్ 17:

ఈ జిల్లాలో ఈ నెల 1 వ తేదీని ప్రారంభింపబడిన రెడ్‌క్రాసు నిధి సేకరణోద్యమము నిన్నటితో సమాప్తి నొందినది. ఈ యుద్యమ ఫలితముగా జిల్లాయందు రు 78 వేలు వసూలయ్యెను ఈ సందర్భములో 15, 16 తేదీలలో ఏలూరు పోలీసు మైదానములో జిల్లాకలెక్టరైన రా॥ సా॥ ఆర్. సి. రఘోగారికి గొప్ప సంబరము ఏర్పాటు చేయబడెన. దీని ఫలితముగా సుమారు రు 7 వేలు వసూలయ్యెను.

14 వ తేదీని ఏలూరు డిప్యూటీ కలెక్టరు రా॥ సా॥ పాపరాజు పంతులుగారు ఏర్పాటుచేసిన "వాసంతి" అను నాటక ప్రదర్శనఫలితముగా సుమారు రు 6000 వసూలయ్యెను. (స్వ. వి.)

మదరాసు ధరలు

మదరాసు, ఏప్రిల్ 21:—

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సుకోస్తా గిడ్డంగులు) గ్రాత్తరకం మెషినవస్తు టిపో ఆఫీసుపై 71-12-0: 73 8-0 వేరుసెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌనుగంది) 1 కి చెన్నూరకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ పేల్చిటాన్కులో పరా 164-0-0 టు 166-0 0 పెంతాపు నూనె 38 కొనాగల దబ్బా 1 కి 17-12-9 కొబ్బరి కాయడు (ఏలోపు రకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండో రకం కొనడానికి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ దిలెవరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగంది 1 వ రకం 206-0-0:

పత్తెర: కాస్పూరు 48-3-3. 49-8-3. బంగారు. వెండి: వవరను 1-కి (దోకుధర) 52-4-0: వవరను 1½ (చిల్లరధర) 52-6-0 పెట్లా బంగారు తులం 76 4-0: గోల్డు మూసా తూ॥ 1 కి 75-12-0: వీధి వెండి తులం 100 కి (రెడి) 139-2-0: తులంవెండి 1 కి 1-7 6.

స్వదేశీ మిల్లునూలు: మద్రాస మిల్లునూలు 20" నెం. (10పౌ॥లకట్ట) బూడిదెరంగు స్టాకులేదు 40 నెం. (5 పౌ॥ కట్ట) బూడిదెరంగు 11-5-0 60 నెం. II (5పౌనులు) బూడిదెరంగు స్టాకులేదు 80 నెం (5 పౌనులు) 29-14-0

(కోయంబత్తూరు మిల్లునూలు) మదరాసు ధరలు 20½ కంబోడియా (10 పౌ॥ కట్ట) 14-3-0: 40 నెం కామధేను (10పౌ॥) 21-12-0: 60 నెం పయనీరు (5 పౌను) స్టాకులేదు 60 నెం యస్. కొ॥ శ్రీ (11 వ రకం పౌ॥ 5 కట్ట) స్టాకులేదు 60 నెం. అళగప్ప కాట్సిన్ (5 పౌను. 21-9-0 80 నెం పయనీరు (5 పౌనులు) స్టాకులేదు 80 నెం యితరరకాలు (5 పౌనులు) 29-0-0: 100 నెం పయనీరు స్టాకులేదు. డిలో యితర రకాలు స్టాకులేదు.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, ఏప్రిల్ 21:—

న్యూయార్కు ప్రత్తి: మే 21.02/21.02 జూలై 20 58/20 58: అక్టోబరు 19 87 19 89 డిసెంబరు 19 69/19.69 జనవరి 19 61/19 61 మార్చి 19 49 / 19.50 బిడ్డింగ్ హాలు 21.58

మునెల	(గరిష్ఠధర)	21-02
	(కనిష్ఠధర)	20-96

మేనెల వాయిదా ధరలు

వేటి ప్రారంభం వెల		20 85
నిన్న	,,	21.05
వేటి ముగింపు వెల		20 97
నిన్న	,,	20 87

బైనిన్ అమారా సేవించుటకు ముందు

తరువాత

శక్తి, సామర్థ్యములు క్షీణించినప్పుడు, అలసట చెందినప్పుడు, నీరసముగా నున్నప్పుడు బైనిన్ అమారాకు మించిన బలవర్ధక ఔషధము మరొకటి లేదు. అది శక్తి సామర్థ్యములను కలుగజేసి శరీరమునకు, ఉత్సాహమును, సుఖమును, ఆరోగ్యమును చేకూర్చును.

తయారుచేయువారు:

అలెన్ & హాన్‌బరీస్ లిమిటెడ్

క్లయివు బిల్డింగ్సు, కలకత్తా.

BYNIN AMARA

నీరసమునకు

బైనిన్ అమారా

అశోకా - వీట్

స్త్రీల జననేంద్రియాలకు అమోఘంగానుణాన్నిచ్చు ఈదివ్యౌషధము అమూల్యమైన ఓషధులచే తయారు చేయబడినది. గర్భస్రావం, స్త్రీల గ్రంథులు బలహీనతను పోగొట్టుటలో మిక్కిలి ప్రశస్తమైనది. ఋతువ్యాధులకు బాగుగా పనిచేయును. గర్భాశయరోగాలకుఔషధరాజము. (8)

RAYMANN LABORATORIES, Post Box No. 12210 - Calcutta,

సోలెడిస్ట్రిబ్యూటర్లు: లివరైట్సు కంపెనీ తణుకు, పశ్చిమగోదావరిజిల్లా.

బిడ్డలకు రక్షణ

బిడ్డలకు కడుపులో గుడగుడమనుబాధ, కూలు, పేగులు పట్టుకొనిపోవుటకలిగి బాధచేసేప్పుడు చాలామంది తల్లులకు ఏమియు తోచక ఆందోళనపడుదురు. కానీ ఆందోళన కవసర మేమి? డాక్టర్లు చెప్పునట్లుగా బిడ్డలకు కలిగేసాధారణపు జబ్బు లన్నింటికి దివ్యౌషధమైన ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియాను Phillips' Milk of Magnesia వాడుడు. అది బిడ్డ కడుపులో పేరుకొని కలిగించుచున్న బాధపోగొట్టి ఆమ్లము (Acid) సమపరచి కడుపు శుభ్రపరిచి సురక్షితముగా బాధనంతటిని వెంటనే తొలగించును.

ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా Phillips' Milk of Magnesia బిడ్డయొక్క పేరులను మెల్లగా కడుపి పళ్ళాల విరేచనములతో కడుపును శుభ్రపరిచి నూతనమైన ఆరోగ్యమును ప్రసాదించును.

ఈసారి బిడ్డ బాధచే పోరుపెట్టి యేడ్చి; ఒకటి లేక రెండు టీస్పూనుల ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియాను Phillips' Milk of Magnesia యిమ్ము. వెంటనే బాగా అంతాపోయి బిడ్డ రోజుల్లో హాయిగా ఆడుకొనుచుండునో చూడుడు.

అన్ని మందుల కొట్లలోను, కెమిస్టుల వద్దను 4 ఔన్సుల సీసాలలోను 12 ఔన్సుల సీసాలలోను ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా Phillips' Milk of Magnesia దొరకును. బిడ్డలకును పెద్దవారికిని అనేకవిధములుగా ఉపయోగపడును. ప్రతి సీసాతోను పూర్తివివరములు పంపబడును. నేడే ఒక సీసాకొని ఇంటిలో వుంచుకొనుడు.

M. 32-V

కొత్తరకాలు! క్రొత్త పోకడ!!
నవరకపు బంగారు-కావలసినప్పుడు పొట్టుచెమోడ్చుచున్న.

ఉంగరములు

ఇవి బంగారు గిల్టుపేరిని నవకాలపు లోపల లోహపు కడ్డిమీద బంగారు లేక రోడియంబడి యుండి. కొద్ది ఖరీదుతో ఎక్కువ గౌరవము.

మా కాలాలారులందరు మా టి.సి.యస్. గోల్డ్ మెటల్ నగలు కొన్నవనవన్నరాలయిన తరువాత పన్నె రగ్గు మన్నవని, అల్లా లేకుండా చేతువలిగ్గ దని వ్రాసిన లేఖలను మేము ఈ జీవితాలు గ్యారంటీ రకాలను ప్రచారంలో పెట్టుతున్నాము.

ఉంగరము 1-కి రూ. 10-0-0.
బి. పి. చార్జి రూ. 0-10-0.

టి. సి. నాగలింగప్ప అండ్ కో., 280, వాల్‌టాక్సురోడ్, పి. టి. మద్రాసు,
ఏజంట్లు:-శ్రీ కె. ఎస్. తిమ్మప్ప శెట్టిగారు గోపులారి బిల్డింగ్సు, బెజవాడ.

ఇప్పటి ఆధునిక పుగడియారాల్లో నిమిషాల ముల్లు లేకపోతే అది అబ్బురంగా కనపడవలె. పూర్వకాలంలో కంటె యీరోజుల్లో మన జీవితమున కాలం యెంతో ప్రధానమైన విషయం. నిజంగా గంటలు గణనీయమైనవి. నిమిషాలు నిష్ఫలమైనవి కావు. సెకండ్లు చెప్పలేనంత అమూల్యమైనవి. అందువల్ల నే దగ్గర మంచి గడియారాన్ని వుంచుకోవాలి. "వెస్టుఎండ్" వంటి గంటలు సరిగా చూపు నమ్మకమైన గడియారము. కోరినవారికి కేటలాగు ఉచితము.

రవాణాలు సక్రమంగా లేనందున ప్రకటించిన రకాలన్ని దొరక్కపోవచ్చు. స్టాపులో సరుకు వున్నంతవరకు, ఆర్డర్లు సక్రమంగా నిర్వహింపబడును.

వెస్టు ఎండ్ వాచ్ కంపెనీ, బొంబాయి అండ్ కలకత్తా.

WEST END WATCH Co

Bombay • Calcutta

రాజపుత్ర సమాజము

ఈ సమాజముయొక్క ఇరువది తొమ్మిదవ వార్షికమహోత్సవ యీసంవత్సరము ఏప్రియల్ 27-వ తేదీ గురువారం మధ్యాహ్నము 3 గం॥లకు తాడేపల్లిగూడెం తాలూకా బిసకాకినాడ గ్రామంలో శ్రీభూపతిరాజు వెంకటసుబ్బరాజుగారి భవనమున వారి ఆతిథ్యమున జయపురమహారాజావారగు శ్రీ శ్రీ శ్రీ కళాప్రపూర్ణ శ్రీవిక్రమదేవవర్మ (డి-లిట్) గారి అధ్యక్షతను సమావేశమగును. ఆనాడే మ॥ 1 గం॥కు కార్యనిర్వాహకవర్గసభకూడ జరుగునుకాన కార్యనిర్వాహకసభ్యులు, సాధారణసభ్యులు, క్షత్రియులందరునిచ్చేయ ప్రార్థనలు.

దాట్ల తిరుపతిరాజు, సమాజపు ప్రెసిడెంటు.
మంతెన రామచంద్రరాజు, సమాజపు కార్యదర్శి.

హిందుస్థాన్ ఇండియల్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

మచిలీపట్టణము.

పట్టాదార్ల మీటింగునోటీసు

హిందుస్థాన్ ఇండియల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్‌వారి పట్టాదార్ల సమావేశము 1938 సం॥ ఇన్సూరెన్సు చట్టము 48 వ్రాసను ప్రకారము ముగ్గురు పట్టాదార్ల డైరెక్టర్ల నెన్నుకొనుటకుగాను కంపెనీ ఆవరణలో 6-8-44 తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలకు జరుపబడును.

రు 3,000 లకు తక్కువ గానట్టివీ 6-8-14 తేదీకి రెండు సంవత్సరములకు తక్కువ లేకుండా అమలులో నున్నట్టివీ పట్టాలు పొందినవారందరూ డైరెక్టర్ల స్థానములకు పోటీచేయుటకు అర్హులు. అర్హులగు డైరెక్టర్లుగా పనిచేయగోరువారు మీటింగు తేదీకి రెండువారములు ముందుగా కంపెనీకి చేరునట్లు దరఖాస్తులు రిజిష్టర్డు పోస్టులో పంపుకొనవచ్చును.

ఈ క్రింది పట్టాదార్ల డైరెక్టర్లు రిటైరగుదురు

1. శ్రీ జంధ్యాల దక్షిణామూర్తిగారు, బెజవాడ.
2. శ్రీ అడపాల శ్రీరాములు నాయుడుగారు, బందరు.
3. శ్రీ చాపరాల కృష్ణబ్రహ్మంగారు, గుంటూరు.

మీటింగునకు హాజరుకావలసిన ప్రతి పట్టాదారు హాజరు సర్టిఫికెటుకొరకు కంపెనీకి మీటింగుతేదీకి రెండువారములు ముందుగా కంపెనీకి చేరునట్లు దరఖాస్తు చేయవలెను. అట్టిదరఖాస్తు పోస్టులో పంపేయెడల హాజరుసర్టిఫికెటు పోస్టులో పట్టాదారు చిరునామాకు పంపబడును. స్వయముగా దరఖాస్తు చేయువారికి వారిపట్టా హాజరుపరచినమీదనే యీయబడును.

డైరెక్టరబోర్డు అనుమతిని.
తల్లాప్రగడ రామారావు,
జనరల్ మేనేజరు.

మచిలీపట్టణము,
8—4—41.

హార్డువేర్ & మెటల్ యిండస్ట్రీస్ కంపెనీ,

HAUZ QAZI, DELHI.

ఐరన్ టబర్ & పాడ్‌బోల్టు, ఆల్‌గ్రాప్సు, | కీళ్లు, గొలుసులు, స్క్రూ డ్రైవర్లు, సుత్తెలు, రెంచీలు, | స్పానర్లు, వైసులు, ఊలులు, | ప్లెయిన్ ఐరన్‌లు, హోపు ఫైర్లు, ఐరన్ స్టడ్ పైపుఫిట్టింగులు.

అన్నిరకాల కట్టడపు పరికరములు, పనిముట్లు సప్లయి చేయబడును.

వివరములకు వ్రాసి కనుగొనవచ్చును.

కీళ్లవాతానికి

కీళ్లవాతానికి మందు బెజవాడ

కుష్ఠు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో.
(రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

"లివరైన్"

పిల్లల కడుపులో బల్లవ్రావక

కస్తూరాదిష్ట

అంటువ్యాధుల రోజులలో కలరా, అజీర్ణానికి ప్రశస్తమైన ఔషధం.

వెల రు. 0-12-0. పోస్టేజి రు. 0-9-0

కస్తూరి - కల్ప - రసాయనం

కస్తూరికలిసిన ఔషధం. మైథున్, మైథాయిడ్, ఉష్ణము, స్మారకము తప్పుట, మూర్ఛలు మొదలగువాటికి ప్రశస్తమైనది.

వెల రు 1-8-0. పోస్టేజి రు 0-9-0.

KAVIRAJ N. N. SEN & CO., LTD.,

AYURVEDIC CHEMISTS, DRUGGISTS & PHYSICIANS.

18/1&19, Lower Chitpur Road CALCUTTA.

ఈ వారపు చిత్రాలు

(మద్రాసులో)

జెమినీ స్టూడియోస్—"చంద్రలేఖ"
సాగర్—"రామరాజ్య"
ప్రభాత్—"పృథ్వీవల్లభ్"
స్టార్—"శకుంతల"
సెలెక్ట్—"కామోషి"
క్రౌన్—"హరిశ్చంద్ర"
సరస్వతి—"అరుంధతి"
బ్రాడ్వే, పారగన్—"జగదేకవీర ప్రతాపన్"
కినిమా సెంట్రల్—"ఇసుంద కావల్"
గెయిటీ—"దాసీపిల్ల"
రాక్సీ—This Land is Mine
న్యూగ్లోబ్—Hit the Ice
న్యూ ఎల్ఫిన్‌స్టన్—The Fallen Sparrow
మినర్వా—Rose of Washington Square
కాసినో—Cabin in the Sky
వెస్టెండ్—Gentle Sex
రీగల్—The Green Archer

రామరాజ్యం (లేక లవకుశ) లోని ఒక దృశ్యం. ప్రస్తుతం మద్రాసు సాగర్ టాకీసులో ప్రదర్శింపబడుచున్నది.

22-4-44 రాజా డైమండ్ ఇండస్ట్రీవారి

కామధేనుమార్కు వజ్రములు

TRADE MARK

RANGOON — KAMADHENU MARK — CHEMICAL DIAMONDS

REGISTERED

ప్రస్తుతకాలపు నవీనతగలవి. మా ట్రేడ్‌మార్కు సీల్‌పాకెట్లను గమనించికొనుడు. ప్రతి షరాబువ్యాపారులయొద్దను దొరకును.

Prompt attention to V. P. P. orders.

రాజా డైమండ్ ఇండస్ట్రీ,

పెద్దబజారు, : : తిరుచినాపల్లి.

పార్టనర్లు: ఎం. రామస్వామి చెట్టియార్, ఆర్. సారిరాజు, ఆర్. గోవిందరాజులునాయుడు, ఎన్. రామచంద్రపిళ్ళ.

గోద్రెజ్ సబ్బుల ఒక్కొక బిళ్ల తగ్గింపు ఖరీదు

నెం. 1.	9 అణాలు	కాంపర్	5½ అణాలు.
నెం. 2	6½ అణాలు.	లిండ	5½ అణాలు
పత్తి	4½ అణాలు.	ఒపిక	5½ అణాలు
పత్తి (విస్కుట్)	1½ అణాలు		
స్యాండల్	2½ అణాలు.	బర్మాషెల్	3 అణాలు
షేవింగ్‌స్టిక్	7½ అణాలు.	షేవింగ్ కాండు	4½ అణాలు

సుంకము మరియు అడ్వాలరమ్ అగవా బ్యాలన్ టాక్సు వుండు చోటున ఖరీదులు కొంచము ఎక్కువగా వుండును.

బియ్యానికి బదులు గోధుమలు

మదరాసు ఆహార సలహాసంఘం సూచన

మదరాసు, ఏప్రిలు 17:

సెన్నరాష్ట్ర ఆహారసలహాసంఘం 17 న తేదీన 4 వ అడ్వైజరుగారి అధ్యక్షతను జరిగెను. రేషనింగు యేర్పాటులు గల స్థలంలో నివసించువారు బయటనున్నతమ స్వంతభూములనుండి ధాన్యం తెప్పించుకొని నిలవయుంచుటగూర్చి తగు యేర్పాటులు చేయబడుచున్నవని అధ్యక్షులు చెప్పిరి. బియ్యంపంట అదనంగానున్న జిల్లాలలో బియ్యంధర ప్రభుత్వంవారు నిర్ణయించిన గరిష్టపు ధరలతో సరిసమానంగా నంచుటకు ఉత్తరువు చేయబడెను. ఇండియాప్రభుత్వంవారు యీ రాష్ట్రమునకు యిచ్చు ఇనుమునుండి వ్యవసాయదారుల కవసరమగు పనిముట్లు స్థానికంగా తయారుచేయించుటకు యేర్పాటులు జరుగుచున్నవని అధ్యక్షులు తెలిపిరి.

దక్షిణ ఇండియాలో గోధుమలు వాడుకను ఎక్కువచేయించాలను సూచనగూర్చి కొన్నినగరాలలో బియ్యం రేషనందు కొంతభాగం గోధుమలుగా మార్చుటను ఒకసూచన గలదని సివిలు సప్లయిసు కమిషనరు తెలిపెను. మరల యీ సంఘం జూను 7 న జరుగును.

చోళ్లు రాగులు ప్రభుత్వంవారికి విధిగా అమ్మాలి

చోళ్లు, రాగులు, కంబు, కొర్రలు ప్రభుత్వంవారికి విధిగా రయితులు అమ్మవలెనని నిర్ణయించుచు ప్రభుత్వంవారు ఉత్తరువు ప్రకటించిరి:—

పది ఎకరాలుగాని, అంతకు మించిగాని స్వంతంగాగాని కౌలికిగాని సాగుచేసి పైధాన్యాలు పండించు రయితులు 1358 ఫసలీలో ఎకరానికి ఒక మణుగు చొప్పున జిల్లా కలక్టరుకిగాని వారి ఉత్తరువు పొందిన వారికిగాని కలక్టరు చెప్పిన ధరకు అమ్మవలెను.

బళ్లారి, అనంతపురం, కర్నూలు, కడప, నేలం, కోయంబతూరు, మధుర, రామ్నాడు, టిన్నవెల్లి జిల్లాలందు లైసెన్సు పొందినవారు తప్ప యీ సరకు యితరులు విక్రయింపరాదు. కూలికిందగాని, గ్రామస్తుల అవసరానికిగాని 6 పడులకు మించి సరకు రూపంలో యివ్వరాదు.

గుంతల్లు బెజవాడలైను రైలుప్రమాదం మరణ ఫలితం

మదరాసు, ఏప్రిల్ 20:

గుంటకలు బెజవాడలైనమీద గుంటూరు దగ్గర వెల్లాలచెరువు గ్రామం చేరువ ప్యాసింజరు రైలుప్రమాదం గత జులయి 6 వ తేదీన జరిగిన దానిగూర్చి గవర్నమెంటు రైల్వే ఇనస్పెక్టరు విచారించిరి. రాత్రి పెద్దవానపడి చెరువు గట్టుతెగి ప్రవాహం రైలుగట్టును కొట్టివేసినందున ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసినందున, డ్రైవరుపై కేసును ప్రభుత్వంవారు ఉపసంహరించుకొనిరి. ఈ ప్రమాదమున 22 చనిపోయి 75 గురు గాయపడిరి.

మెదనూరు ప్రమాదం

ఇండో సిలోను ఎక్స్‌ప్రెసు గత నవంబరు 14 తే మెదనూరు స్టేషనులో పడిపోవుటనుగూర్చి తిండివనం మేజస్ట్రేటుగారు విచారింపగ డ్రైవరు అర్రద్ధవలన జరిగినదని తెలిసి డ్రైవరుపై కేసుచేయగలని మదరాసు ప్రభుత్వంవారు ఉత్తరువు చేసిరి.

దనియాల ఎగుమతి నిషేధం

సెన్నరాష్ట్రంనుండి యితరచోట్లకు అనుమతిలేనిది దనియాలు ఎగుమతి చేయరాదని ప్రభుత్వంవారు ఉత్తర్వు చేసిరి.

రేషనింగు అమలునందున్న స్థలములకు రేషనుచేయబడిన వస్తువులను వ్రాతమూలకమగు అనుమతిలేనిది రోడ్డుపైగాని కౌలవపైగాని తీసికొనరాదని విధించుచు రేషనింగు ఆర్డరు సవరణలు గజెటులో ప్రకటించబడినవి.

ప్రత్తిధరల తగ్గుదల

కరాచీ మార్కెటులో కలవరము

ధరల నిలుపుటకు ప్రభుత్వానికి విజ్ఞప్తి

కరాచీ, ఏప్రిలు 20:

కరాచీలో ప్రత్తిధరలు 12 రోజుల నుండి అనుదినం విపరీతంగా తగ్గిపోతున్నాయి. ఈ తగ్గుదల ఇచటి వర్తకుల కలవరపరచుచున్నది. ధరలు ఇంకా తగ్గిపోతాయనీ, తుదకవి అంతులేని అగాధంలోకి పడిపోవచ్చునని గూడ వర్తకులు భయపడుచున్నారు.

కరాచీ వర్తకసంఘంవారు నేడు సమావేశమై పరిస్థితులను పూర్తిగ చర్చించి, ధరలను ఏవిధంగానైనా నిలబెట్టవలసినదని భారతప్రభుత్వంవారికి తంతివార్త నంపినట్లు తెలుస్తున్నది. కరాచీ ప్రత్తి వర్తకసంఘంవారి రేపు జరిగిన సమావేశమై దేశంలోని ఇతర ప్రత్తి మార్కెటులస్థితిని కరాచీస్థితిని చర్చించి త్వరలోనే ఒక ప్రకటన గావించెదరని అనుకొంటున్నారు

భారతప్రభుత్వంవారి రిటేవల గావించిన ప్రకటనలో ప్రత్తిధరలను విపరీతంగా పడిపోనీయమనీ, అంతగా తగ్గితే బొంబాయి బటువాడాకు దిగుమతి వ్యాప్తికి పుట్టి 1 కి రు 420 చొప్పున ప్రత్తిని తామే కొనుటకు అధికారము నుంచుకొంటిమనియు నల్లడించిరి. ఈ లెక్కను కరాచీలో ప్రతి మణుకు 1 కి రు 48 లకు దిగితే ప్రభుత్వంవారే ఈ సరకును కొనవచ్చు. నేటి కంట్రాక్టు రేటు రు 47-5-0 లకు దిగినది. హోజరుబటువాడా రేటులు ఇంకాతక్కువ. అయినా ప్రభుత్వంవారు మార్కెటులోనికి వచ్చి కొనెదమని చెప్పి ధరలను నిలబెట్టెడి సూచనలెక్కడా కనుపించడం లేదు.

ధరలింత పడిపోవడానికి, మార్కెటు స్థితికంటె, లాభాలకొరకు వాయిదా వ్యాపారాలకు దిగే స్పెక్యులేటరుల చర్యలే కారణమని అనుకుంటున్నారు. మేనెలలో సరకు బటువాడా ఇవ్వవలసిన వారిలో నూటికి 25 మంది మాత్రమే నిజంగా సరకు కావలసిన వర్తకులనియు మిగిలిన 75 వంతులు కేవలం స్పెక్యులేటరులనియు తెలియుచున్నది. అ. ప్రె.

ఆంధ్రదేశంలో శ్రీకపర్ది గారి సంచారము

మద్రాసు, ఏప్రిలు 19:

అ. భా. హిందూమహాసభ కార్యదర్శియు, అ. భా. సంస్థానముల హిందూ సభ అధ్యక్షులును అగు శ్రీ బి. జి. కపర్ది గారు ఏప్రిలు 22 తేదీనుండి ఆంధ్రజిల్లాలో పర్యటనము గావించెదరు.

శ్రీ కపర్ది గారు 22 తేదీ సాయంత్రము 5-30 కు బెంగుళూరు ఎక్స్‌ప్రెసులో మద్రాసువచ్చెదరు. మద్రాసు సెంట్రల్ స్టేషను ప్లాట్‌ఫారమునిమీద వారికి స్వాగత మొసంగుటకు హిందూమహాసభ నగర శాఖవారు యేర్పాట్లు చేయుచున్నారు. 23 తేదీ ఆదివారము సాయంత్రం 6 గంటలకు శ్రీ కపర్ది గారు గోఖ్లేహాలులో ఉపన్యాసము గావించెదరు.

కపర్ది గారు 24 తేదీ ఉదయము గ్రాండ్ ట్రంకు ఎక్స్‌ప్రెసులో నెల్లూరు వెళ్లెదరు. 25 తేదీన బెజవాడ, 26 తేదీన నంద్యాల్, 27 తేదీన కర్నూలు, 28 తేదీన బళ్లారి నిర్మించి తరువాత అమ్రోతీ వెళ్లిపోయెదరు. పై తేదీలలో వారు ఆయా స్థానములలో ఉపన్యాసములు గావించెదరు

బళ్లారి జిల్లా స్వరాజ్య శ్రీ కపర్ది గారు సాంబూరు సంస్థానాధిపతిని కలిసికొందురని తెలియుచున్నది.

స్థానిక వార్తలు

జగన్నాథపురం అగ్నిప్రమాదం

మదరాసు, ఏప్రిలు 21:

విశాఖపట్నం జిల్లా నరసన్నపేట తాలూకా జగన్నాథపురం గ్రామమునందు గత ఫిబ్రవరి 26 తేదీన కాలిపోయిన 972 యిండ్లు తిరిగికట్టుటకు ప్రభుత్వంవారు రూ 110 యిచ్చిరి

పెట్లోలు కొట్టుకోనవచ్చును

మదరాసు కర్ఫ్యూలేమినింగు ఉత్తరువు ప్రకారం యిటీ యజమానులు తమ పెట్రోలు నున్న కెట్లనుకొట్టి కర్రలను వంట చెరకుగ ఉపయోగించినను, వారి రేషను కార్డుప్రకారం రేషనుకర్రలు కొనగోర్కొనవచ్చునని సివిలు సప్లయిసు కమిషనరు ప్రకటించెను.

సాగనంపవచ్చి స్వర్గానికి పోవుట

శ్రీ దర్ల సుబ్బరాయుడుగారు (45) మదరాసు బాండు మార్టుగేజ్ బ్యాంకులో గుమాస్తా, పి రాపురం నగరు నివాసి నిన్న ఉదయం అల్లుడిని ఎక్స్‌ప్రెసురైలుకి దిగపెట్టడానికివచ్చి, మూడవ తరగతిలో జాగా చాలక, ఇంటరుకి టిక్కట్టుమార్చి అల్లుడిని బండిలో ఎక్కించిన పిమ్మట, గుండెనొప్పి వచ్చి ప్లాటుఫారముమీదనే పడిపోయెను. మరి తెలివి రాక ప్రాణం పోయింది.

8-వ వారము

మద్రాసు ఏకగ్రీవముగా హర్షించిన చిత్రము

చెంచులక్ష్మి

వెల్లింగ్‌టన్ టాకీస్‌లో

మౌంట్‌రోడ్, మద్రాసు.

ఫోన్ : 2394.

ప్రదర్శనాలు మామూలుగానే

న్యూ యెలిఫిన్‌స్టన్

22-4-44 శనివారం నుండి

శని, ఆది, బుధవారాలు మ్యాటినీ మ॥ 3-15

ఆదివారాలు ఉదయం 10 గం॥లకు.

Maureen O'HARA
John GARFIELD

నటించిన

FALLEN SPARROW

ఒక అమెరికన్ యువకునివద్ద నుండి రహస్యమును గ్రహించుటకు నాజీలు పడిన పాట్లు. మొదటినుండి చివరవరకు అత్యంత ఉద్రేకపూర్వకముగా నుండును.

నల్లచర్మాన్ని అందపర్చుటకు శాస్త్రీయప్రక్రియ

"ఫ్లోరోజోన్"సహాయంతో, అందరు చూచిమెచ్చుకొనే ముద్దులొలుకు ముఖారవిందాన్ని పొందవచ్చును. ఇది మురికిని పోగొట్టటానికి శాస్త్రీయంగా తయారుచేయబడ్డది. అనేక సంవత్సరాల పరిశోధనా ఫలితం. ఇందులో ఓజోన్, అమ్మోనియాకిన్ ద్రవ్యాలు కలిసినవి. ఇవి చర్మములోనికి చొచ్చుకొనిపోయి అచట చర్మవర్ణములకు ఆధార భూతములైన రంధ్రములపై పనిచేయును. "ఫ్లోరోజోన్" చర్మమును పోషించి, మొటిమలు, మచ్చలు మొదలైన వాటిని పారద్రోలును. దాన్ని వాడటం చాల సులభం. ఏమీ హాని చేయదు. ఒక సీసాతెచ్చి వాడుకుంటే, త్వరలోనే మీ శరీర మార్పుకు మీరే ఆశ్చర్యపోతారు. పూర్తిమోతాదు ఒక సీసా రు 4/-. "ఫ్లోరోజోన్" యిప్పుడు నవనీతంగా కూడ దొరుకుతుంది. బుడ్డి రు.5/4.

FLORY LTD.,

P. Box No. 875, Bombay.

చెన్నరాజధానికి డిస్ట్రిబ్యూటర్లు:- సౌత్ ఇండియా ఏజన్సీలు: 117, ఆర్మీనియన్ వీధి, మద్రాసు.

ప్రయాణసౌకర్యం

మధురలో చిత్ర ఉత్సవాలకు వచ్చేవారికి ఏప్రిలు 25 నుండి మే 11 వరకు టిక్కెట్లు యివ్వగాదని ప్రభుత్వంవారు ఉత్తరువు చేసిరి.

కూరగాయలు పండించండి

ఏప్రిల్ మే మాసములలో వేయ

డానికి ఇంగ్లీషు మరియు ఇండియన్ కూరగాయ విత్తనములు, పూలవిత్తనములు 30 ప్యాకెట్లు రు 4-0-0 దరాయల్ సీడ్ కంపెనీ, అలనూరు, బెంగుళూరు



మలేరిడాల్

ఇది మలేరియా జ్వరము, చలిపెట్టి, నాడీవ్యాధులను క్షణమే పోగొట్టును.

జంబు అండ్ కో

మదరాసు.

"స్టెడ్"

గ్రామోఫోన్ సూదులు

ఇంగ్లీషు హెచ్చు శబ్దమునకు పెద్దరంపెనీవారి గ్యారంటి.

జె. పైప్ అండ్ కో, లి॥ చెన్నీలు.

పర్గో - లాక్సు



విరేచనారిష్ట. తీయగా నుండును. పిత్తము, కలవాపి, కడుపులో వాయువు మొదలైనవాటిని కూలుచూపును. ఏ డెంట్లు కావలెను.

బ్రహ్మాండమైన 10-వ వారం

స్టార్ టాకీస్

21-4-44 శుక్రవారం నుండి

రాజకుమార్ అమోఘమయిన కానుక

శకుంతల

ప్రదర్శింపబడినచోట్ల ప్రజల హృదయముల నాకర్షించిన చిత్రము. చరిత్రప్రసిద్ధమైన యీ ప్రేమ గాథను.

శాంతారాం నవరసములతో నిండి తెరపై కెక్కించి సఫలుడైనాడు. ఈ చిత్రమును చూచునప్పుడు మొదటినుండి చివరవరకు మీరు యితర ప్రపంచమును మరచి తన్మయులగుదురు.

రాజలాంఛనములు ధరించుటకు పుట్టెను

సోరాబ్ మోడి - దుర్గాఖోటే

నటించిన

మినర్వా వారి

"పృథ్వీవల్లభ్"

శంకరప్రసాద్ - మీనా

నటించినది.

(బెంగుళూరు సిటి) ప్రభాత్‌లో 7-వ వారము

మద్రాస్ ప్రభాత్ లో

3-వ వారము

ఎనామిల్ పాత్రములు



మా క్రొత్తమోస్తరు ఎనామెల్ సామాగ్రి ప్రఖ్యాతిగాంచినవి. దరగించుట, పోతపోయుట, ఎనామెల్ వేయుట మున్నగు పనులన్నియు మా వర్కుషాపులలోనే ప్రత్యేక విధానమున నిర్వర్తింపబడుచున్నది. అందుచే ఇవి ఎక్కువ అందముగా నుండి ఎక్కువకాలము పనిచేయును. సర్వసాధారణముగా వాటిలోనుండు చట్లు, నీరుకాచే గిన్నెలు, చేతులు పట్టుగురానే గిన్నెలు పాలు గాటి గిన్నెలు, మంచినీటి పందలు, పళ్లెములు, మూత్రవిసర్జన పాత్రలు, గరాటులు, భోజనమునకు వినియోగపడు సామాగ్రి మున్నగు వివిధ రకములు మావద్ద దొరుకును.



KAMANI ENAMEL INDUSTRIES LTD. Kalyan. G.I.P.

కమాని ఎనామిల్ పాత్రములు

Agents: W LESLIE & CO (Bombay) LTD Elphinstone Circle Fort, Bombay

శతమూలికాదివేహ్యము & లోహ భస్మకసిందూరము

సమస్త సుఖవ్యాధులకు రాజౌషధము. స్త్రీల ఋతుశూలలు, కుసుమరోగములను మాన్పును. ఆంధ్ర దేశమంతటా మా బ్రాంచీలు కలవు. శాస్త్రీయమైన 202 ఆయుర్వేదౌషధములు విక్రయమునకు దొరకును.

శ్రీ భుజంగరాజ వైద్యశాల,

శాఖ: తణుకు, తూ॥ గోదావరి

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, G.T. Madras